## హుస్సేన్‌సాగర్‌లోకి దూకిన మహిళ

### రక్షించిన లేక్ పోలీసులు

అడ్డగుట్ట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : పెళ్లి చేసుకుంటానని నమ్మించిన గర్భవతిని చేసిన వ్యక్తి మోసం చేయడంతో ఓ మహిళ హుస్సేన్‌సాగర్‌లోకి దూకి ఆత్మహత్య ప్రయత్నం చేయగా సకాలంలో పోలీసులు కాపాడారు. ఈ సంఘటన ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన ఎలక్ట్రీషియన్ రాజశేఖర్‌తో మహిళకు మెదక్‌లో పరిచయం అయ్యాడు. బంజారాహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో కాపురం పెట్టాడు. ఎనిమిది నెలల గర్భిణిని చేశాడు. తీరా పెళ్లి చేసుకోమంటే నిరాకరిస్తుండడంతో గతంలో బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసుల రిమాండ్‌కు తరలించగా కొన్ని రోజుల కిందట రాజశేఖర్ బెయిల్‌పై వచ్చాడు. కాగా మహిళ తనకు న్యాయం జరుగలేదని మనస్థాపానికి గురై ఆదివారం ట్యాంక్‌బండ్ వద్ద హుస్సేన్‌సాగర్‌లోకి దూకి ఆత్మహత్య యత్నం చేసింది. కాగా లేక్ పోలీసులు సకాలంలో గుర్తించి ఆమెను కాపాడారు. కౌన్సెలింగ్ ఇచ్చారు.

## ఘనంగా బైసాఖీ వేడుకలు

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి ఎల్లమ్మబండలోని గురుద్వారాలో కమిటీ సభ్యులు ఆదివారం నిర్వహించిన సిక్కుల నూతన సంవత్సరం బైసాఖీ పండుగకు యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.పి.విశాల్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కె.పి.విశాల్‌గౌడ్ మాట్లాడుతూ సిక్కుల సోదరులందరి బైసాఖీ పండుగ శుభాకాంక్ష లు తెలియజేశారు. కమిటీ సభ్యులు అభ్యర్ధన మేరకు గురుద్వారాలో వయోవృద్ధులు, వికలాంగుల కోసం కుర్చీలను ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గురుద్వారా అధ్యక్షుడు నాగిసింగ్, అమృత్‌సింగ్, గురునాథ్‌సింగ్, కుల్దీప్, ప్రీత్, కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.



# హైదరాబాద్ వార్త

# మొక్కుబడిగా తనిఖీలు — తూకం.. మోసం!

**నిబంధనలు అతిక్రమిస్తున్న వ్యాపారులు**
**నిండా మునుగుతున్న వినియోగదారులు**
**సాధారణ కాంటా, ఎలక్ట్రానిక్ మెషిన్లలోనూ చేతివాటం**
**తూచేది 1,000 గ్రాములు.. వచ్చేది మాత్రం 850 గ్రాములే**
**ప్యాకేజీ సరుకుల్లోనూ అంతంతే**
**గల్లీ కొట్టు నుంచి సూపర్ మార్కెట్ వరకు మోసాలు**
**కార్యాలయానికే పరిమితమవుతున్న అధికారగణం**

గ్రేటర్‌లో పెద్ద చిన్నా చితకా వ్యాపార సంస్థలన్నీ కలిపి సుమారు 4లక్షలకు పైగానే ఉంటాయి. వీటిలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి మోసాలను అరికట్టాల్సిన బాధ్యత తూనికలు, కొలతల శాఖ అధికారులపై ఉంది. అయితే ఆశాఖ అధికారులు నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ జరిమానాలు వేస్తున్నారు. తూకాల్లో మోసం, నిబంధనల ఉల్లంఘనలపై తూనికలు, కొలత శాఖ అధికారులు మొదటిసారి జరిమానా విధిస్తారు. అదే తప్పు తిరిగి చేస్తే కేసు నమోదు చేసి కోర్టుకు సిఫార్సు చేస్తారు. కోర్టు జరిమానాతో పాటు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. తక్కువ తూకం వేస్తే తూనికలు, కొలతల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ 2009 యాక్టు సెక్షన్ 30 ప్రకారం కనీసం రూ.1000 నుంచి రూ.10వేల వరకు జరిమానా విధిస్తారు. ప్యాకేజీ కమోడిటీ యాక్ట్ 30 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించే వారికి రూ.2వేల నుంచి రూ.25వేల వరకు జరిమానా వేస్తారు.



హైదరాబాద్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : నగరవాసులు దోపిడీకి గురవుతున్నారు. సిటీలో చిన్న కిరాణాషాపు నుంచి చేపల మార్కెట్లు, సూపర్ మార్కెట్ల వరకు తూకంలో చేతివాటం ప్రదర్శిస్తుండడంతో వినియోగదారులు మోసపోతున్నారు. బియ్యం, ఉప్పు, పప్పు, కూరగాయలు, చేపలు, మాంసం.. ఇలా ఏది కొనుగోలు చేసినా కిలోకు 50 గ్రాములు తేడా కనిపిస్తోంది. ఇక లీటర్లలో కొనుగోలు చేసే వస్తువులైతే లీటర్‌కు 900-950 మిల్లీలీటర్లే వస్తున్నాయి. సాధారణ కాంటాతో పాటు ఎలక్ట్రానిక్ మెషిన్లలో సెట్టింగ్‌లు చేస్తూ వ్యాపారులు ఈ మోసాలకు పాల్పడుతున్నారు. తూనికలు, కొలతల శాఖ అధికారుల నిర్లక్ష్యం వ్యాపారులకు కల్పతరువుగా మారిందని విమర్శలు వస్తున్నాయి. వినియోగదారులు ఫిర్యాదు చేస్తేకాని అధికారులు తనిఖీ చేసే పరిస్థితి లేదని, స్పెషల్ డ్రైవ్‌లు సైతం అంతంత మాత్రంగానే ఉంటున్నాయని చెబుతున్నారు. నిబంధనల ప్రకారం.. కాంటాలు, తూకం రాళ్లను రెండేళ్లకోసారి, ఎలక్ట్రానిక్ కాంటాలను ఏడాదికోసారి తూనికలు, కొలతల శాఖ అధికారులు తనికీ చేసి స్టాంపింగ్ చేయాలి. తక్కువ తూకం వేసేవారికి జరిమానా విధించాలి. అయితే ఇదంతా మొక్కుబడిగా తయారైందని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**చట్టాల్లోని లొసుగులే**

ఆసరాగా దోపిడీ చేస్తూ తప్పించుకుంటున్నారు. వీటన్నింటినీ అరికట్టాల్సిన తూనికలు, కొలతల శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఎలక్ట్రానిక్ వెయింగ్ మెషిన్‌తో మొత్తం నాలుగు ఆప్షన్లు ఉంటాయి. ఇందులో ఒకదాని సహాయంతో వ్యాపారులు మోసాలకు పాల్పడుతున్నారు. కిలోకు 50-100 తక్కువగా ఉండేలా సెట్ చేస్తున్నారు. అప్పుడు ఆ ఆప్షన్ నొక్కి మెసిన్‌పై 900-950 గ్రాముల బరువు ఉంచితే అది 1,000 గ్రాములు (కిలో)గా డిస్‌ప్లే అవుతుంది. అదే మిషిన్‌పై కిలో బరువు ఉంచితే 1050-1100 గ్రాములు చూపుతుంది. అంటే కిలోకు 50-100 గ్రాముల వరకు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. మెషిన్‌లోని మరో ఆప్షన్‌ను నొక్కితే తూకం సక్ర మంగా వస్తుంది. అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు సరైన ఆప్షన్‌తో తూకం వేస్తూ వ్యాపారులు బోల్తా కొట్టిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు బయటపడిన సందర్భాలు కూడా ఉన్నాయి.

మార్కెట్‌లో లభించే కొని వివిధ బ్రాండ్ల నూనె ప్యాకెట్లు కూడా నిర్దేశించిన బరువు కంటే తక్కువగా ఉంటున్నాయి. లీటర్ ప్యాకేజ్డ్ నూనె నిబంధన ప్రకారం ప్యాకెట్‌లో 910 మిల్లీలీటర్లు ఉండాలి. కానీ 850-875 మించడం లేదు. తక్కువ తూకం గల ప్యాకింగ్‌లు సైతం తూనికలు, కొలతల శాఖ దాడుల్లో బయటపడడమే ఇందుకు నిద ర్శనం.

ఇక బంగా రం కొను గోలు దారులు వె గా సా ల కు గురవుతున్నారు. నగరంలోని పెద్ద పెద్ద దుకా ణాల్లో మిన హా మిగతా వాటిలో సాధారణంగా 24 క్యారెట్ల కంటే తక్కువ నాణ్యత కలిగిన బంగారాన్నే విక్రయిస్తుం టారు. వజ్రాల నగ కేవలం 18 క్యారెట్ల బంగారంతో మాత్ర మే ఉంటుంది. వ్యాపారులు 18 క్యారెట్ల ఆభరణాన్ని వినియోగదారులు విక్రయించి 22 క్యారెట్లకు బిల్లు వసూలు చేస్తున్నారు. 22 క్యారెట్లు, 18 క్యారెట్ల ఆభరణానికి మధ్య తేడా ఉంటుంది. ఈ లెక్కన కనీసం 10గ్రాములకు 6వేల నుంచి 8వేల వరకు నష్టం తప్పదు. బంగారం తూచే ఎలక్ట్రా నిక్ కాంటాల వెనక త్రాసును నియంత్రించే వీల్స్ బేరింగ్‌లను మార్పుచేసే అవకాశం ఉంటుంది. బంగారం నాణ్యతను తెలి పే మెషిన్ లేకపోవడంతో వినియోగదారులు మోసాలకు గురవుతున్నారు.

## ఆరోగ్య భారతే లక్ష్యం : కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి




కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మెహిదీపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త : ఆరోగ్య భారతే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ పనిచేస్తున్నారని, ఆదిశగా ప్రతి ఒక్కరు ముందుకుసాగాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు గంగాపురం కిషన్‌రెడ్డి కోరారు. పిల్లలకు బెస్ట్ డాక్టర్ అమ్మనే అన్నారు. ఈ సృష్టిలో చిన్నారులకు తల్లిపాలే మేల న్నారు. ఆడపిల్లలపై వివక్ష లేని సమాజం కోసం మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అటల్ బిహారి వాజ్‌పేయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రైమ్ మినిస్టర్ హెల్త్ బేబీ షో -2023 కార్యక్రమాన్ని ఆదివారం నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ జైన్‌మందిర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి అతని సతీమణి గంగాపురం కావ్యారెడ్డిలు హాజరై చిన్నారుల మాతృమూర్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. పసిపిల్లలకు పౌష్టికాహారం అందించే దిశగా మోదీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని, అందులో భాగంగానే హెల్త్ బేబీ షోతో పాటు బేటీ బచావ్ - బేటీ పడావ్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. సమాజంలో మహిళలపై కొనసాగుతు న్న వివక్షతను, సాంఘిక దురాచారాన్ని నిర్మూలించే దిశగా కేంద్రప్రభుత్వ అన్ని చర్యలు చేపడుతుండడంతోనే నేడు దేశంలో మహిళల నిష్పత్తి పురుషులతో సమానంగా పెరిగింద న్నారు. ప్రభుత్వం, సమాజం తరుపున తల్లిపాల ప్రాముఖ్యతను తెలపడానికి ప్రతి పార్లమెంట్ పరిదిలో 3 నెలల చిన్నారుల నుంచి 13 నెలల పసిపిల్లలతో హెల్త్ బేబీ షో నిర్వహించి మాతృమూర్తులందరికి హెల్త్ కిట్‌తో పాటు సర్టిఫికెట్‌ను అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు, హెల్త్ బేబీ షో కో-ఆర్డినేటర్ రజిణి, నాయులు వి. భుజేందర్ కుమార్, బండారి రాధిక బిజెపి నాంపల్లి నియోజకవర్గ కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్, దేవర వంశీ, రాహుల్ చందర్, సందీప్, అన్నపురం రమేష్, దర్గా ఆనంద్, జనార్ధన్, జగన్‌నాద్‌రాజ్, క్రాంతి, విజయ్, అనీల్, ముఖేష్, అంబేద్కర్, ఆత్మకూరి క్రాంతి, పిట్లం శేఖర్, రామ్‌యాదవ్‌లు పాల్గొన్నారు.

## రేపటి నుంచి క్రాస్ బౌ షూటింగ్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

సైఫాబాద్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: తెలంగాణ క్రాస్ బౌ షూటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొలి రాష్ట్రీయ క్రాస్ బౌ షూటింగ్ ఛాంపియన్ షిప్‌ను ఈ నెల 25వ తేదీ నుంచి 30 వరకు నగరంలో నిర్వహిస్తున్నామని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షురాలు మాదిరాజు లక్ష్మీచైతన్య మాట్లాడుతూ దోమల్‌గూడలోని ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో 25వ తేదీన ఈ ఛాంపియన్‌షిప్‌ను రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభిస్తారని, అలాగే రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ సముద్రాల వేణుగోపాలాచారి, ప్రముఖ సినీ హీరో సుమన్ తదితరులు పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు పద్మ, వసంతమాధురి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే కళాకారుల మహోన్నత నృత్య ప్రదర్శన



పంచమవేద నాట్యనిలయ శిష్యుల నాట్య ప్రదర్శనల్లో ఓ దృశ్యం

రవీంద్రభారతి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : కళలకు కాణాచి తెలంగాణ ఎక్కడెక్కడి కళాకారులనో అక్కునచేర్చుకొని కాపాడుకోం టోందని, వేలాదిమంది కళాకారులకు బతుకు తెరువు చూపుతుండగా వారు ఆనందంగా బతుకుతున్నారని ప్రముఖ నాట్యగురువు రాధేశ్యామ్ అన్నారు. సంస్థ నాట్య గురువు కనకదుర్గ తన చిన్నారి శిష్యులను అద్భుత కళాకారులుగా తీర్చిదిద్దగా వారు ఎంతో చూడముచ్చటగా ఆయా అంశాలను ఆద్యంత మధురంగా ప్రదర్శించడంలో నాటుతేరారని గురుశిష్యులను అభినందించి శుభాశీస్సులందించి నాలుగు వేదాల సారాంశమైన పంచమవేదమును సంస్థ నామధేయంగా కళాకారులను అందించడం హర్షదాయకమని కొనియాడారు. ప్రసన్నరాణి మాట్లాడుతూ గురువు శిక్షణ, శిష్యుల ఆసక్తి, తల్లిదండ్రుల ప్రోత్సా హం కలయికే ఈనాటి పంచమవేద నృత్య నిలయ చిన్నారి కళాకారుల మహోన్నత నృత్యప్రదర్శనలని అభివర్ణించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో, సావిత్రబాయిపూలే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, పంచమవేద నాట్యనిలయం సంయుక్త నిర్వహణలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో పంచమవేద 21వ వార్షికోత్స వ వేడుకలను పురస్కరించుకొని సంస్థ నాట్యగురువు ఆర్.కనకదుర్గ శిష్యులచే అత్యంత అద్భుతంగా ప్రదర్శింపబడిన అంబాపరాకు; రంగపూజ; సరస్వతి ప్రార్థన; శివపంచాక్షరీ-నమఃశివాయతే; జయలక్ష్మి-వరలక్ష్మి; మరకటమణిమయ తరంగం (వేణువు నృత్యం); పరమ పురుషుడు; అర్ధనారీశ్వరం; భామాకలాపం; మద్దుగారే యశోద; హిందోళ తిల్లానా; చిరుట నవ్వులవాడే సిన్నెక్క; జగదపు చనముల జాతర; మంగళ అంశాలు రమణీయం, నవరసభరితంగా హొజరైజ జనసందోహాన్ని అలరించి ఆకట్టుకున్న ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన కూచిపూడి ప్రఖ్యాత నృత్యగురువులు డా. వేదాంతం రాధేశ్యామ్, ప్రసన్నరాణి, ఆర్.కనకదుర్గ, కార్పొరేటర్ రావుల శేషగిరి, బెల్లం మాధవి, చక్రధర్, నవనీత, కవిత తదితరులు పాల్గొని కళాకారులను, గురువు కనకదుర్గను ఎంతగానో అభినందించి ఘనంగా సన్మానించారు.

## క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడిన ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

### 13 లక్షల రూపాయలు స్వాధీనం



విలేకర్ల సమావేశంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎసిపి గంగాధర్, మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ సిఐ మధు

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతూ పరారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 13,లక్షల 13,వేల 500 రూపాయలు,సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను రాజేంద్ర నగర్ ఎసిపి గంగాదర్ మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ మధుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 17వ తేదీన క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నారని సమాచారం అందటంతో పోలీసులు దాడి చేసి సతీష్ అనే వ్యక్తి నుంచి ఆరు లక్షల 5 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు.నింధితుడు సతీష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో 17వ తేదీ నుంచి తప్పించుకు తిరుగుతున్న ఖమ్మంకు చెందిన రవితేజ, విశాఖపట్నంకు చెందిన మనోజ్‌లు ఆదివారం ఆరాంఘర్‌లోని ఓ హోటల్‌కు వస్తున్నారని సమాచారం అందటంతో అక్కడకు చేరుకుని పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి 13 లక్షల, 13 వేల 500 రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకుని రవితేజ,మనోజ్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.వారి వద్ద నుంచి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.క్రికెట్ బెట్టింగ్ కేసులో పరారీలో ఉన్న పంటర్‌లు రాము,కొండల్‌రెడ్డి కోసం పోసులు గాలిస్తున్నారు.కాగా ఈ విలేకర్ల సమావేశంలో మైలార్ దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ పి.మధు,ఎస్ఐ రాములుతో పలువురు పాల్గొన్నారు.

# క్లిక్ చేశారో.. డేటా ఖతం

**సెల్‌ఫోన్‌లకు వాట్సాప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా మెసేజ్‌లు**
**ఆఫర్లు గెలుచుకున్నారంటూ లింకులు పంపుతున్న సైబర్ నేరగాళ్లు**
**లింకులు ఓపెన్ చేస్తే సెల్‌ఫోన్‌లోని డేటా చోరీ**
**అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న సైబర్ క్రైం పోలీసులు**




హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త: "ఈలింక్ క్లిక్ చేయండి.. మీ వాట్సాప్ పింక్‌గా మారిపోతుంది. ఒక్కసారి ట్రై చేయ దం. అమెజాన్‌లో బంపర్ ఆఫర్లు .. తెలుసుకోవాలన్నా.. కొనుగోలు చేయాలన్నా ఈకింది లింక్ ఓపెన్ చేయండి" మీరు లక్కీడ్రాలో లక్షల రూపాయలు గెలుచుకున్నారు. ఈక్రింద లింక్‌లో మీసమాచారం పొందుపరచండి "అంటూ ఇలా ప్రస్తుతం ప్రతిఒక్కరి సెల్‌ఫోన్‌లకు ఈరకమైన మెసేజ్‌లు వస్తున్నాయి. పొరపాటున ఎవరైనా వాటిపై క్లిక్ చేస్తే వాట్సాప్ ఐకాన్ రంగు మారదుకదా ..ఆసెల్‌ఫోన్‌లోని సమస్త సమాచారం సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళిపోతుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈతరహా లింకులను ఎరగా వేసి మన సెల్‌ఫోన్‌లో డేటాను తస్కరించే ప్రమాదం ఉన్నం దున అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నా రు. టెక్నాలజీని వినియోగించుకుని ప్రజలను దోచుకు నేందుకు సైబర్ నేరగాళ్లు రకరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్నాళ్ల కిందటివరకు లాటరీ గెలుచుకున్నా రని, ఎటిఎం కార్డు అప్‌డేట్ చేయాలని ఫోన్‌లు చేసి బ్యాంకు ఖాతా నంబర్, ఏటిఎం కార్డు నంబర్, పిన్ నెంబర్ వంటి సమాచారం సేకరించి నగదును కొల్లగొట్టేవారు. ఈతరహా మోసాలపై ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ నేరగాళ్లు కొత్త వ్యూహం అమలు చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్ కలిగిఉన్నవారికి స్పామ్‌లో ఒకలింక్‌ను పంపిస్తున్నారు. ఆలింక్‌పై క్లిక్ చేయగానే వాట్సాప్ రంగు మారిపోతుంది, అత్యంత చౌకగా ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు అందుబాటులోకి వస్తాయని మెసేజ్ పంపిస్తున్నారు.. నిజమేననుకుని ఎవరైనా పొరపాటున ఆతరహా లింక్‌పై క్లిక్ చేస్తే చాలా..ఆఫోన్‌లోకి వైరస్ చొరబడుతుంది. దీంతో ఫోన్ నియంత్రణ మొత్తం ఎక్కడో ఉన్న సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లిపోతుంది. సెల్‌ఫోన్‌లోని మెసేజ్‌లు, కాంటాక్టు నంబర్లు, గ్యాలరీలోని ఫోటోలు, వీడియోలు, ఫోన్‌లో భద్రపరచుకున్న డ్యాక్యుమెంట్లు, ఇతర సమాచారం మొత్తాన్ని సైబర్ నేరగాళ్లు ప్రత్యక్షంగా పరిశీలించేందుకు వీలుకలుగుతుంది. ఒకవేళ ఏవైనా అభ్యంతరకరమైన ఫోటోలు, ఏకాంతంగా గడిపినప్పుడు తీసుకున్న ఫోటో లు, వీడియోలు ఉంటే వాటి ఆధారంగా బ్లాక్‌మెయిలిం గ్‌కు దిగుతారు. బ్యాకులు, ఏటీఎం కార్డులకు సమా చారం ఉంటే ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లో ఖాతాను లూటీ చేసేస్తారు. ఇటీవల కాలంలో పింక్ వాట్సాప్ అంటూ ఒక లింక్ వైరల్ అవుతుంది. చూసేందుకు అచ్చంగా వాట్సాప్ ఐకాన్ మాదిరిగానే ఉండటంతో కొంతమంది తెలియకుండానే లింక్‌ను క్లిక్ చేసేస్తున్నారు. వాట్సాప్ ఐకాన్‌రంగు మారకపోవడంతో అది ఫేక్ లింక్ అనుకుని తిరిగి తమ పనిలో నిమగ్నమైపోతున్నారు. కానీ ఆతర్వాత వారికి తెలియకుండానే వారి సెల్‌ఫోన్ నుంచి తమ కాంటాక్టు లిస్ట్ ఉన్నవారందరికీ వాట్సాప్‌లో అదేలింక్ షేర్ అయిపోతుంది. తన సెల్‌ఫోన్ నుంచి ఆమెసేజ్ వెళ్లినట్లు క్షుణ్ణంగా పరిశీలిస్తే తప్ప వారికి తెలియని పరిస్థితి ఎదురవుతుంది. నగరంలోని ఈతర హా మోసాలపై ఫోలీసులకు ఫిర్యాదు అందుతున్నాయి.

**అనవసర లింకులు ఓపెన్ చేయొద్దు**

సెల్‌ఫోన్‌కు వచ్చే అవనవసర లింకులపై క్లిక్ చేయడం ప్రమాదం. సైబర్ నేరగాళ్లు కొత్తఎత్తులతో నిత్యం ప్రజలను మోసం చేయాలనే ప్రయత్నిస్తుంటారు. అందుకోసం ఖండాంతరాల్లో ఉంటూ కంప్యూటర్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తుంటారు. కాబట్టి తమకు తెలియయని వ్యక్తులు లేదా నంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌లు, స్పామ్ మెసేజ్‌ల జోలికి వెళ్లకపోవడమే శ్రేయస్కరం. చాలామంది వాటిపై క్లిక్ చేసి ఏముందో చూద్దామనే భావనతో ఉంటున్నారు. దీనవల్ల సెల్‌ఫోన్‌లోని డేటా అవతలివారికి చేరడంతోపాటు సెల్‌ఫోన్ నియంత్రణ కూడా సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లిపోతుంది.

## పార్టీ పటిష్టతకు మరింత కృషి

బేగంబజార్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు మరింత కృషి చేస్తామని ఉద్యమ నాయకులు ఆర్వీమహేందర్‌కుమార్, యాదగిరిలు అన్నారు. గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా నియమితులైన సందర్భంగా ఉద్యమ నాయకులు జి.యాదగిరి, రవీంద్రాచారిలు నందకిషోర్‌వ్యాస్‌బిలాల్‌ను శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శైలేందర్, శంకర్‌సింగ్, పప్పుసింగ్ పాల్గొన్నారు.

## కరాటే విద్య నిత్య సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

### కోకాపేట్ కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి



ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెల్టులను ప్రదానం చేసిన మాస్టర్ సంజయ్ కుమార్

నార్సింగి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : కరాటే విద్య నిత్య సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని నార్సింగి మున్సిపల్ పరిధిలోని కోకాపేట్ కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వారియర్స్ ఇంటర్‌నేషనల్ కరాటే మాస్టర్ కోకాపేట్‌లో ప్రతిభ కనబర్చిన 30.మంది విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేసి, అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శివారెడ్డి మాట్లాడుతూ గురువు సూచనల మేరకు కరాటే విద్యను నేర్చుకుంటే శత్రువును అవలీలగా మట్టి కరిపించే మెళుకువలన్నీ ఒంటబడుతాయన్నారు. నిత్య సాధన, శ్రమ, ఇష్టం తోడైతే కరాటే విద్యలో రాణించవచ్చన్నారు. కరాటే సాధనతో ఎదిగే వయసున్న పిల్లల్లో శారీరక, మానసిక వికాసం పెరుగుతుందన్నారు. కరాటే సాధనతో శరీరంలోని కణాలన్నీ కదులడం వలన చురుకుదనం రెట్టింపు అవుతుందని, ఫలితంగా విద్యలో కూడా రాణిస్తారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన 10.మంది విద్యార్థులకు శివారెడ్డి ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున రూ.10.వేలు అందించి అభినందించారు. అనంతరం మాస్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి కరాటే విద్యను అలవాటుగా మార్చుకుంటే నిత్య యవ్వనవంతులుగా ఉండవచ్చని, ఆత్మ విశ్వాసం పెరుగుతుందన్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది : గజ్జెల నాగేశ్



ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి 2 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్న చెవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, గజ్జెల నాగేశ్

కంటోన్మెంట్,ఏప్రిల్ 23 ప్రభాతవార్త: ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ తెలిపారు. రసూల్‌పురాకు చెందిన స్వరూప కొన్ని నెలల క్రితం వికారాబాద్ అనంతగిరి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి మృతిరాలి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా మంజూరైన 2 లక్షల చెక్కును ఆదివారం గజ్జెల నాగేశ్ చొరవతో బాధితురాలి భర్త జైపాల్,వారి పిల్లలకు ఎంపీ చేతుల మీదుగా అందజేశారు.

## తెలంగాణ సంపదను ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు

### జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదు

### బిసి జర్నలిస్టుల సమ్మేళనంలో ఈటల రాజేందర్



బిసి జర్నలిస్టుల సమ్మేళనంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

హైదరాబాద్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : తెలంగాణ సంపదను ఇతర రాష్ట్రాలకు ఎలా తరలిస్తున్నారో తెలంగాణ సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉందని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో జరిగిన బిసి జర్నలిస్టుల సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ఎనిమిదేళ్ల క్రితం రూపాయి లేని పార్టీకి నేడు లక్షల కోట్లు ఎలా వచ్చాయని ఆయన అధికార పార్టీని నిలదీశారు. తెలంగాణ వచ్చిన తర్వాత చిన్న పేపర్లను సిఎం కెసిఆర్ చంపేశాడని చెప్పారు. ఎక్కడో యూపీలో పత్రికా ప్రకటనలు ఇస్తున్నారు తప్ప ఇక్కడ ఇవ్వడంలేదన్నారు. శోధించి సాధించి రాసిన వార్తలు బయటికి రానివ్వడం లేదన్నారు. రాజ్యాధికారం రావాలంటే చేతల్లో చూపించాలని, అందుకు లీడర్‌షిఫ్ క్వాలిటీస్ కావాలన్నారు. "నేను ఆర్థిక శాఖ మంత్రిగా అయ్యాక.. సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుకున్న కాబట్టి అక్కడ పెట్టే బువ్వ తెలుసు. అందుకే హాస్టళ్లలో సన్నబియ్యం పథకం తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. బిసి కులసంఘాలతో, బిసి ప్రజాప్రతినిధులతో సమావేశాలు పెట్టి నాడు 240 రెసిడెన్షియల్ స్కూల్స్ తీసుకొచ్చాను" అన్నారు. డాక్టర్, ఇంజనీర్ కావాలంటే మెరిట్ కావాలి. రాజకీయ నాయకుడికి కూడా మెరిట్ కావాలి. కాని ఇప్పుడు ఆ మెరిట్ డబ్బు అయ్యిందన్నారు. ఆకలి, పేదరికం, అణచివేత, రాజ్యాంగ స్ఫూర్తి అర్థం చేసుకున్నవారు నిజమైన మెరిట్ గల లీడర్ అన్నారు. అందుకు మార్పు రావాల్సి ందే. ఆ మార్పు బిసి జర్నలిస్టులు తీసుకురావాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్నది జర్నలిస్టులని, మేము పోని జాగాలకు కూడా జర్నలిస్టులు వెళ్లారని గుర్తుచేశారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, అక్రిడేషన్, హెల్త్ కార్డులు ఇవ్వడంలేదన్నారు. అధికార మార్పు జరిగితే జర్నలిస్టులకు అన్నీ వసతులు కల్పిస్తామని హామీ ఇస్తున్నా అని ఈటల రాజేందర్ అన్నారు. ఈ సమావేశంలో మాజీ ప్రభుత్వ విఫ్ అనిల్, బిసి సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు, కార్యనిర్వాహక అధ్యక్షురాలు నాగ పరిమళ, వెంకట్ నారాయణ, సతీష్ సాగర్, మ్యాడం మధుసూదన్,హరిప్రసాద్, రఘు, సప్తగిరి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ ప్రజా సేవా సమితి ఆవిర్భావం




జై భీమ్ ప్రజా సేవా సమితి ఆవిర్భావం సందర్భంగా దుస్తులు పంపిణి చేస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్

హైదరాబాద్, ఏప్రిల్ 23ప్రభాతవార్త : జై భీమ్ ప్రజా సేవా సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం కాచిగూడ డివిజన్ చెప్పల్‌బజార్‌లో జరిగాయి. ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు లంకదాసరి శ్రీనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పేద మహిళలకు చీరలు పంపిణి చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పాల్గొని జై భీమ్ ప్రజా సేవా సమితిని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జై భీమ్ సంస్థ పనిచేయాలని సూచించారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా పేదలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఆ దిశగా స్వచ్ఛంద సేవా సంస్థలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్, కందికంటి శ్రీకాంత్, జైకృష్ణ, పరివర్తన్, కిరణ్‌కుమార్, జైపాల్, సంతోష్, భాస్కర్, సతీష్, మిట్టు తదితరులు పాల్గొన్నారు.

## విలువను కాపాడే దిశగా కృషి చేయాలి

**ఇండియన్ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షులు గూడూరి చెన్నారెడ్డి**



రాయల్ గార్డెన్‌లో జరిగిన వార్శికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఇండియన్ ప్రజా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరి చెన్నారెడ్డి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త : సమాజంలో మానవ విలువలను కాపాడుకునే దిశగా ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షులు గూడూరి చెన్నారెడ్డి అన్నారు. ఆదివారం రాయల్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన రాయల్ గార్డెన్ మార్టియా టీవీఎల్ ఆర్ట్స్ అకాడమీ మొదటి వార్శిక వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మానవ మనుగడ ప్రశార్థకంగా మారిపోయిందని మనిషి బతకాలంటే స్వచ్ఛమైన గాలి, నీరు, తిండి, మందులు, వైద్యం కూడా సరైన సమయానికి అందుబాటులో లేని స్థితిలో మానవ మనుగడ ప్రశ్నార్థంగా మారుతుందన్నారు. ఈ మధ్యకాలంలో చాలా విచిత్రమైన సంఘటనలు చిన్నారులను మొదలుకుని, మహిళల వరకు అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని ప్రభుత్వం, అధికారులు, సంఘసేవకులు మొదలుగు వారు నివారించేందుకు ఎంత ప్రయత్నం చేసినప్పటికి పూర్తిగా వ్యవహారించే పరిస్థితి అగుపడటం లేదని చిన్న తనంలోనే బాల బాలికల మానసిక స్థితి, దేహధారుద్యం పెంచుకుని సుఖమైన జీవితం గడపడానికి యోగా, మార్షల్ ఆర్ట్స్ అనేవి ముఖ్యమైనవిగా భావిస్తున్నామన్నారు. స్నేహితం ట్రస్టు చైర్‌పర్సన్ చింతపల్లి శోభారెడ్డి తన వంతు బాధ్యతగా బాలిక దశ నుంచే వారికి పరిష్కరించినట్లైయితే కొంతలో కొంతైనా ఎటువంటి విపత్కర పరిస్థితుల్లోనైన స్వతహాగా ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రుద్రమదేవి ఫౌండేషన్ ఫౌండర్ అభినేత్రి లక్ష్మీసాంమ్రాజ్యం, డాక్టర్ పద్మా వీరపనేని, లంకల దీపక్‌రెడ్డి, వీణా మాధురి, పెద్దూరి వెంకటదాసు, శ్యామ్‌ప్రసాద్, సందీప్‌యాదవ్, గూడూరి శ్రీధర్‌రెడ్డి, దేవీ తరుణ్‌రెడ్డి, రవి, సుధాకర్, కల్పనాసింగ్, కోటేశ్వరరావు, అరుణ్, సంతోష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 25న లంగర్‌హౌస్‌లో బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సమావేశం



సన్నాహాక సమావేశంలో మాట్లాడుతున్న ఠాకూర్ జీవన్‌సింగ్

మెహిదీపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ప్రతినిధుల సమావేశాన్ని ఈనెల 25న లంగర్‌హౌస్‌లోని డిఫోర్ట్ ఫంక్షన్‌లో నిర్వహించడం జరుగుతుందని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్‌సింగ్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్లు, అన్ని డివిజన్‌ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, క్రియాశీలక కార్యకర్తలు ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జియాగూడ, గుడిమల్కాపూర్ డివిజన్‌ల మాజీ కార్పొరేటర్లు మిత్ర క్రిష్ణ, బంగారి ప్రకాష్ డివిజన్ అధ్యక్షులు నరహరిచారి, పట్లూరి రఘు, చంద్రకాంత్, క్రిష్ణదాస్, విజయ్‌లు ఉన్నారు.

## భగవంతుడు అందరిని చల్లగా చూడాలి



టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేనీ సన్మానిస్తున్న జిల్లా ప్రతినిధులు విక్రమ్‌కుమార్

అప్జల్‌గంజ్, ఏప్రిల్ 23ప్రభాతవార్త: రంజాన్, ఈదుల్- ఫీతర్ ను పురస్కరించుకుని తెలంగాణ నాన్‌గజిటెడ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సే నీ, జిల్లా ప్రతినిధులు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ ముజీబ్‌హుస్సేనీ శాలువ కప్పి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుడు అన్ని వర్గాల ప్రజలను చల్లాగా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్, కె.శ్రీనివాస్, వైదిక్‌శాస్త్రి, ఖాలెద్‌అహ్మద్, శంకర్, ఎ.విశ్రీధర్, శివకుమార్, సదానందం, చ ంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 25న గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ బహిరంగసభ



బిఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్‌బిలాల్, ఆర్వీ, గడ్డం, పూజవ్యాస్‌లు

గోషామహల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునిగోషామహల్ నియోజక వర్గంపై గులాబి జెండాను ఎగురవేసేందుకుగాను ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,మాజీ కార్పొరేటర్లు కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్(బిలాల్) పేర్కొన్నారు.సిద్ధింబర్ బజార్‌లోని హోటల్‌లో నిర్వహించిన ముఖ్యనాయకులు,కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్త ఇప్పటి నుంచే వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా శ్రమించాలని పిలుపునిచ్చారు.ఈనెల 25వ తేదిన గోషామహల్ నియోజక వర్గం బిఆర్ఎస్ బహిరంగసభను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరం కోసం నియోజకవర్గం పరిధిలో పాదయాత్రలు చేపట్టి ప్రజల,సమస్యలను తెలుసుకోవాలన్నారు.అందుకు తాను ఎల్లప్పుడు ముందు ఉంటాన్నారు. నియోజకవర్గంలోని ఉద్యమ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,మాజీ ఇన్‌చార్జ్‌లతో పాటు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలను ఏకతాటిపై తీసుకు వచ్చి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుతామన్నారు. బిఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకుగాను కృషి చేస్తామన్నారు.అధిష్టానం ఆదేశాలను ప్రతి ఒకరు పాటించాలన్నారు.సమయ పాలన పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో ఉద్యమనేత,బిఆర్ఎస్ నాయకులు ఆర్వీమహేందర్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు.బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ గోషామహల్ నియోజకవర్గంలో గులాబి జెండాను ఎగుర వేయాలంటే అందరం కలిసికట్టుగా శ్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈసమావేశంలో బేగంబజార్ డివిజన్ ఇంచార్జ్ పూజా వ్యాస్, శాంతిదేవి, శీలంసర్వసతి, శాంతబాయి, సరస్వతి, అనిత, అందెలక్ష్మన్‌రావు, ముత్యాల గోవింద్‌రాజు, కె.శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్ వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువులో అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి

నిజాంపేట్,ఏప్రిల్23 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని ఎల్లమ్మకుంట చెరువు 8.5 ఎకరాల ఎఫ్‌టీఎల్ భూమిలో అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని బీజేపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు.ఈ సందర్భంగా బీజేపి నాయకులు మాట్లాడుతూ చెరువు అభివృద్ధిపట్ల అదికార పార్టీ నాయకులు,మున్సిపల్ అధికారులకు చిత్తుశుద్ధి లోపించిందన్నారు. చెరువు ఎఫ్‌టీఎల్‌ను ఆక్రమించి ఆర్15-22 మల్లంపేట్ రోడ్డులో అక్రమ షెడ్లు నిర్మించి అద్దెలకు ఇస్తున్న అధికార పార్టీ నాయకుల అక్రమ నిర్మాణాలపై ఇరిగేష్ అధికారులు సర్వే చేసి మార్కింగ్ వేసినా ఇప్పటి వరకు ఎందుకు కూల్చివేయాలేదో వివరణ ఇవ్వాలని బీజేపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎల్లమ్మకుంట చెరువు భూమిలో అక్రమ నిర్మాణాలకు తొలగించి స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా వాకింగ్ ట్రాక్, పార్కులను అభివృద్ధి చేయాలన్నారు.

## గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



జీడిమెట్ల,ఏప్రిల్23 ప్రభాతవార్త: శ్రీ పరుశరామ ప్రభు జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శివాలయం నగర్‌లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిభిరానికి ముఖ్య అతిధిగా హాజరైన కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వేద మంత్రాలతో దేవతలను ఆరాధించే బ్రాహ్మణులు ప్రజల క్షేమానికై పాటు పాడడం ప్రశంసనీయమన్నారు. అనంతరం వైద్య శిభిరంలో పరీక్షలు చేసుకున్న రోగులకు ఉచితంగా మం దులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించిన అధికారులు



రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న దృశ్యం

కొంపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: వార్త పత్రికలో ప్రచురించిన కథనానికి స్పందించిన అధికారులు బహదూర్‌పల్లి చౌరస్తా నుంచి కొంపల్లి చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనులు ఆదివారం ప్రారంభించారు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే బహదూర్‌పల్లి నుంచి కొంపల్లి రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం కారణంగా స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయమై వార్తా పత్రికలో స్థానికులు పడుతున్న ఇబ్బందులను ప్రచురించడంతో అధికారులు స్పందించి ఎట్టకేలకు రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా చేపడుతున్నారు. ఈ సందర్భంగా కొంపల్లి, దూలపల్లి పరిధిలోని ప్రజలు వార్తా పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వగురు బసవేశ్వర జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం సబ్‌స్టేషన్ బసవేశ్వర్ చౌక్ వద్ద వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వగురు శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలకు ఆదివారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బసవేశ్వర విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేల కూలుతున్న పేద కలల సౌధాలు

**అధికారులు, కబ్జాదారులదే ఈ పాపం.. నష్టపోతున్నది మాత్రం సామాన్యుడే**



జవహర్‌నగర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త : జవహర్‌నగర్‌లో రోజురోజుకు భూకబ్జాదారుల మోసాలు పెరిగిపోతున్నాయి. స్వార్థం, డబ్బును అవలీలగా సంపాదించాలన్న అత్యాశతో వారు మోసాలకు పాల్పడుతూనే ఉన్నారు. ఫలితంగా రెక్కాడితే గాని డొక్కాడని బడుగు జీవులు వారి మోసాల వలలో చిక్కుకొని విలవిలాడుతున్నారు. కూలీ నాలీ చేసుకుని మిగిల్చుకున్న డబ్బును దారపోసి స్థలాన్ని కొని ఇల్లు కట్టుకున్న పేద ప్రజలు నిలువునా మునిగిపోతున్నారు. శనివారం జవహర్ నగర్ లోని వివిధ ప్రాంతాలలో రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాల అంటూ నిర్మాణాలను తొలగించారు. తమ కలల సౌధాలు బుల్డోజర్ల పాదఘట్టనల కింద తమ కళ్లముందే నలిగిపోతుంటే కన్నీళ్లు పెట్టడం మినహా ఏం చేయలేకపోతున్నారు. ప్రజల అమాయకత్వం, ఆర్థిక పరిస్థితి, రాజకీయ, ప్రజా ప్రతినిధుల మాయలు, భూకబ్జాదారుల ధనార్జన.. అధికారుల లాభాపేక్ష.. వెరసి చివరకు మోసపోతున్నది సామాన్య ప్రజలే. ఇండ్ల నిర్మాణాలై గృహప్రవేశాలయ్యాక వాటిని అక్రమ నిర్మాణాలు అంటూ కూల్చడం రెవెన్యూ అధికారులకే చెల్లుతుంది.

**మోసం మొదలయ్యేది ఇలా..** జవహర్‌నగర్ నగరానికి అనుకొని ఉండి ప్రభుత్వ స్థలాలు ఉన్న ప్రాంతం. ఇక్కడ భూకబ్జాదారులు ప్రభుత్వ స్థలాలు లేఔట్లు చేసి అమాయక ప్రజలకు విక్రయిస్తారు. రెవెన్యూ అధికారులతో లోపాయికారి ఒప్పందం చేసుకుంటారు. 60, 80, 100 గజాలుగా ప్లాట్లుగా విభజించి అమ్మకానికి పెడతారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ బడా నాయకుల అండదండలు ఉన్నాయని, అధికారులు మేము ఎలాచెబితే అలా వింటారని పేదలను నమ్మిస్తారు. 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయల దాకా ఒక్కో ప్లాట్ ను విక్రయిస్తారు. కొనుగోలు చేసిన ప్లాట్లను ఖాళీగా ఉంచవద్దని, రూము కట్టుకోవాలని బాధితులను పురమాయిస్తారు. స్థలాలు కొనుగోలు చేసిన వారిలో నమ్మకం కలిగే విధంగా సీన్ క్రియేట్ చేస్తారు. దీంతో ప్రభుత్వ భూములు హాట్ కేకుల అమ్ముడుపోయి నిర్మాణాల పుట్టుకొస్తాయి.

**విధిని మరిచిన రెవెన్యూ అధికారులు..** ప్రభుత్వ భూముల్లో భూకబ్జాదారులు హద్దురాలను ఏర్పరిచి ప్లాట్లుగా విభజించిన మొదట్లోనే గుర్తించి అడ్డుకొని ప్రభుత్వ స్థలాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నిఘా ఉంచినట్లయితే ఎలాంటి ఇళ్ల నిర్మాణాలు జరిగే అవకాశం ఉండదు. కనీసం బేస్మెంట్ల స్థాయిలో ఉన్నప్పుడు అడ్డుకున్న పేద ప్రజలు లక్షల రూపాయల పోసి నిర్మించుకున్న గూళ్ళు చెదిరే అవకాశం ఉండదు. కానీ మొదటినుంచి ప్రేక్షకుల్లా చూస్తున్న రెవెన్యూ అధికారులు గృహ నిర్మా ణం పూర్తి చేసుకున్నాక అక్రమ నిర్మాణా లంటూ కూలుస్తున్నారు. ఇది స్థలాలు కొన్న కొనుగోలుదారులకు, అమాయక ప్రజలకు శాపంగా పరిణమిస్తుంది. స్థానిక నాయకులు అమ్మితేనే సామాన్యుడు కొనేందుకు ధైర్యం చేస్తాడు. ఇలా కొనుగోలుదారుల వద్ద డబ్బులు వసూలు చేసిన భూకబ్జాదారుడు రెవెన్యూ అధికారులకు కొంత వాటా పంపిస్తాడు. నోరు ఉన్నవాళ్ల వాళ్ల అడ్డుకుంటే వారికి కొంత డబ్బు ముట్ట చెబుతారు. ఇలా వారంతా లాభపడతారు. కానీ అప్పుసొప్పు చేసి గది నిర్మించుకున్న సామాన్యులు మాత్రం నిబంధనల చట్టంలో పడి గూడు నేలరాలి సమితిగా మారుతున్నాడు. సర్వం కోల్పోయి భార్యా పిల్లలతో రోడ్డున పడుతున్నాడు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## ది ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ కో ఆపరేటివ్ క్రెడిట్ సోసైటి లిమిటెడ్ నూతన కార్యవర్గం



చార్మినార్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : ది ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ కో ఆపరేటివ్ సోసైటీ లిమిటెడ్ (మింట్-కాంపౌండ్ హైదరాబాద్) నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ది ఎలక్ట్రిసిటీ డిపారు ్టమెంట్ కో ఆపరేటివ్ క్రెడిట్ సోసైటి లిమిటెడ్ అధ్యక్షులుగా అంజిరెడ్డి,కార్యదర్శిగా సర్వేశ్వర్,ఉపాధ ్యక్షులుగా రామచంద్రన్,అసిస్టెంట్ కార్యదర్శిగా బి.క్రిష్ణ మంగారావులు ఎన్నికయ్యారు.వీరితో పాటు మరి కొంత మంది సభ్యులుగా ఎన్నుకోవటం జరిగిందని,కొత్తగా ఎన్నికైన కార్యవర్గం ఐదు సంవత్సరాలు పాటు కొనసాగుతుందని అసిస్టెంట్ కార్యదర్శి క్రిష్ణ మంగారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోసైటికి చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## తొలగించిన ఓట్లను పునరుద్దరించాలి : మన్నె క్రిషాంక్




6వ వార్డు నందమూరి నగర్‌లో బస్తీ నిద్రలో ప్రసంగిస్తున్న మన్నె క్రిషాంక్ తదితరులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 23 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలో తొలగించిన 35 వేల ఓట్లను పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్ డిమాండ్ చేశారు. శనివారం రాత్రి కంటోన్మెంట్ 6వ వార్డు నందమూరి నగర్‌లో నిర్వహించిన 5వ బస్తీ నిద్ర కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో క్రిషాంక్ మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు ద్వారా 35 వేల ఓట్లను అనైతికంగా తొలగించడం సరైంది కాదన్నారు. ఓటు హక్కు కోసం కలిసి పోరాడుదామన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటిఆర్ దృష్టికి కూడా తెచ్చామన్నారు. అదే విధంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు లేఖ పంపినట్లు ఆయన తెలిపారు. ఆరోగ్య సమస్యలతో బాధపడు తున్న వృద్ధ, ఒంటరి మహిళలకు తన సొంత నిధులతో 2 నెలలకు సరిపడే విధంగా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నరేశ్, మోనీ, రఘు, వహీం, యూసుఫ్, సాయి, రాజు పాల్గొన్నారు.

## మాణికేశ్వరీనగర్ బస్తీవాసులకు అండగా ఉంటాను : ఎంపి ఆర్.కృష్ణయ్య



మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

తార్నాక, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: మాణికేశ్వరీ నగర్ బస్తీవాసుల ఆసుపత్రి నిర్మాణం కోసం తాము అండగా ఉంటానని ఎంపీ ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. బస్తీ అకిల పక్షం ఆధ్వర్యంలో ఆసుపత్రి నిర్మాణం కోసం గత కొన్ని రోజులుగా చేపడుతున్న దీక్షకు ఆదివారం ఆర్.కృష్ణయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి నిర్మాణం కోసం వైస్ చాన్సలర్ స్పందించాలన్నారు. యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం అయిన బస్తీవాసులది న్యాయమైన కోరిక అన్నారు. దీనిపై సీఎం స్పందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే యూనివర్సిటీలో కబ్జాలకు గురైన స్థలాలపై విచారణ చేసి ఆస్థలాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్సిటీ స్థలాల్లో ఎలంటి వ్యాపార వాణిజ్య లాభాపేక్ష కార్యకలాపాలు జరుగడానికి వీలులేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బస్తీవాసులు, వివిద పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి విజయ సంకల్ప సభకు తరలి వెళ్లిన బిజెపి నాయకులు



చేవెళ్ల బిజెపి విజయ సంకల్ప సభకు తరలి వెళ్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి బిజెపి కౌన్సిల్ విప్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం చేవెళ్లలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరు కానున్న విజయ సంకల్ప సభకు పెద్ద ఎత్తున బిజెపి నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బిజెపి తప్పకుండ అధికారంలోకి వస్తుందని శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.కాటెదన్ పార్టీ కార్యాలయం,దుర్గా చౌరస్తా నుంచి బిజెపి సీనియర్ నాయకులతో పాటు పెద్ద ఎత్తున జనం చేవెళ్ల విజయ సంకల్ప సభకు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

శంకర్‌పల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త : శంకర్‌పల్లి మున్సిపల్‌లో వీరశైవ సమాజం ఆధ్వర ్యంలో మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఉత్సవాల్లో పాల్గొని బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేశారు. విఠలేశ్వర ఆలయం నుంచి బసవేశ్వరుని విగ్రహం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ సాత విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్, వీరశైవ సమాజ మండల అధ్యక్షులు గుండ సూర్యం ఉన్నారు.

## ఆర్టీసి సంస్థను లాభాల బాటలో నడిపించేందుకు కండక్టర్లు చొరవ తీసుకోవాలి

**సికింద్రాబాద్ డిప్యూటీ ఆర్.ఎం. అపర్ణ కల్యాణి**



కంటోన్మెంట్ డిపోలో కండక్టర్స్‌టాక్ట్ శిక్షణలో తరగతుల్లో ప్రసంగిస్తున్న డివిఎం అపర్ణ కల్యాణి తదితరులు

అడ్డగుట్ట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: ఆర్టీసి సంస్థను లాబాల బాటలో తెచ్చేందుకు కండక్టర్లు,డ్రైవర్లు ప్రత్యేక చొరవ తీసుకొని బస్సుల్లో ప్రయాణికులను అదనంగా ఎక్కించుకొని వారి వారి గమస్య స్థానాలకు సురక్షితంగా చేర్చే విధంగా విధులు నిర్వహించాలని సికింద్రాబాద్ డిప్యూటీ ఆర్.ఎం. అపర్ణ కల్యాణి తెలిపారు. ఆర్టీసి ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు ఆదివారం కంటోన్మెంట్ డిపోలో కండక్టర్లకు నిర్వహించిన టాక్ట్ చాలెంజ్, ఫర్ ట్రైనింగ్ శిక్షణా శిబిరానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. బస్ సీట్లు ఖాళీగా ఉంచకుండా ప్రయాణికులతో నిండుగా వెళ్లే విధంగా డ్రైవర్ కండక్టర్లు కో-ఆర్డినేషన్‌తో పనిచేయాలన్నారు. సమయపాలన పాటిస్తూ సంస్థను లాబాల బాటలో తెచ్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రాంమోహన్ అసిస్టెంట్ మేనేజర్ ఫైనాన్స్ శ్రీనివాస్ రావ్, తదితరులు ఎం.ఎఫ్.బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు ఉద్యమం ఆగదు

పెద్దేముల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త: తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు ఉద్యమం ఆగదని మండల సాధన సమితి సభ్యులు, మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్ హెచ్చరించారు. పెద్దేముల్ మండల పరిధిలోని తట్టెపల్లి చౌరస్తాలో మండల సాధన సమితి సభ్యులు చేస్తున్న రిలే నిరహార దీక్షఆదివారంతో 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రభుకుమార్ మాట్లాడుతూ గత పదహారు రోజులుగా రిలే నిరహార దీక్ష చేస్తున్న ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం దారుణమని అన్నారు. అత్యధిక గిరిజనులు ఉండే ప్రాంతంతో పాటు విద్య, వైద్యంకు దూరంగా ఉండటంతో తట్టెపల్లి అభివృద్ధికి నోచుకోవడంలేదని అన్నారు. మండల ఏర్పాటుకు కావలసిన జనాభా, వనరులు ఉన్న తట్టెపల్లిని మండల కేంద్రంగా ఎందుకు ప్రకటించడంలేదని ప్రశ్నించారు. తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు ఉద్యమాన్ని మరింత ఉదృతంగా కొనసాగిస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్, మండల సాధన సమితి కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం

కొడంగల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : టీపీసీసీ అధ్యక్షులు,ఎంపీ రేవంత్‌రెడ్డి అనుచిత వాఖ్యలు చేసిన బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మను యువజన కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు.ఈ సందర్భంగా ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు,సింగర్ నర్సింహల అద్వర్యంలో ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌కు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తిస్తు ఆయన దిష్టిబొమ్మను దహనం చేస్తు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

## గండిపేట్ మండలం నుంచి భారీగా తరలిన బిజెపి శ్రేణులు



బండ్లగూడ జాగీర్ కాళీమందిర్ చౌరస్తా నుంచి చేవెళ్ల బిజేపీ సభకు తరలి వెళ్తున్న ఆ పార్టీ నాయకులు

నార్సింగి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో చేవెళ్లలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు గండిపేట మండలం నుంచి భారీ ఎత్తున ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న మహిహాన్విత ఆరెమైసమ్మ ఆలయంలో ప్రత్యే క పూజలు నిర్వహించి జై శ్రీరామ్.. జైజై శ్రీరామ్... భారత్ మాతా కీ జై... అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ 20 కార్లలో నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. బీజేపీ సీనియర్ నాయకులు అంజన్ కుమార్‌గౌడ్, మహాలింగంగౌడ్, కె.నరేం దర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, మల్లారెడ్డి, మహేష్‌యాదవ్, నరేష్ యాదవ్, బిక్షపతియాదవ్, బీరప్ప, నాగేష్, శివరాజ్ తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

## సైకాలజిస్టులకు ప్రభుత్వం కౌన్సిల్ ఏర్పాటు చేయాలి

**రాంచందర్ డిమాండ్**



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మోతుకూరి రాంచందర్

సైఫాబాద్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: రాష్ట్రంలోని సైకాలజిస్టుల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్ర స్థాయిలో ఒక సైకాలజిస్టుల కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం కౌన్సిల్ ఏర్పాటు చేసేంతవరకు తమ అసోసియేషన్ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటుందని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి కళాశాలలో ఒక సైకాలజిస్ట్‌ను నియమించాలని కోరారు. ఈ మేరకు ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే నెలలో జరిగే అసోసియేషన్ అవిర్భావ దినోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. సంఘం పునర్ వ్యవస్థీకరణలో భాగంగా టిపిఏ హైదరాబాద్ జిల్లాకు నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ప్రతి సైకాలజిస్ట్ నాయకత్వ లక్షణాలతో ఒక శక్తిగా ఎదగాలని, ఇందుకోసం సంఘానికి దినచర్యలో కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. సమాజంలో పెట్రేగపోతున్న మానసిక విపరీత దోరణులపై వెంటనే సైకాలజిస్టులు స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సుధాకర్, షర్మిల కున్ను, శ్రీపూజ, వైష్ణవి, సునయన, విశాల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన హైదరాబాద్ జిల్లా టిపిఎ అధ్యక్షురాలిగా డాక్టర్ షర్మిలా కున్ను, కార్యదర్శి కృష్ణసాహితిని ఎన్నుకోవడం జరిగింది.

## ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగియుండాలి


సమావేశంలో మాట్లాడుతున్న గౌతంరావు

హైదరాబాద్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: పోలింగ్ బూత్ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేసుకోవాలని బూత్‌లోని అన్ని వర్గాల ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగియుండాలని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు కార్యకర్తలకు సూచించారు. గోవింద్‌నగర్‌లోని ఎస్‌కె ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం గోల్నాక డివిజన్ కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథులుగా గౌతంరావు, జోగులంబ గద్వాల జిల్లా ఇంచార్జ్ బి.వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌతంరావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేపట్టిన మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్ గోల్నాక డివిజన్‌లోని 20 సెంటర్లకు తగ్గకుండా ఒక్కొక్క సెంటర్‌లో 100 నుంచి 200 మంది ప్రజలనే ఏకం చేసి వినిపించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ మూల రవీందర్‌గౌడ్ అధ్యక్షత వహించగా నాయకులు కె.నర్సింగ్‌రావుయాదవ్, కత్తుల సుదర్శన్, ఎం.శ్యాంరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేద్దాం

**మణికొండ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి**


మణికొండ బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న ఫ్లోర్ లీడర్ కొండకల్ల రామకృష్ణారెడ్డి

నార్సింగి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ శాసన సభ్యులు టి.ప్రకాశ్‌గౌడ్ నేతృత్వంలో ఈనెల 25వ తేదీన మైలార్‌దేవుపల్లిలోని దుర్గానగర్‌లో జరుపతలపెట్టిన బిఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేద్దామని మణికొండ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మణికొండలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలతో గులాబీ శ్రేణుల్లో నూతనోత్తేజం వచ్చిందన్నారు. 9.ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో సిఎం కేసీఆర్ తెలంగాణలో అమలు చేసిన సంక్షేమ పతకాలు, అభివృద్ధిపై నాయకులకు మరింత అవగాహన పెరిగిందని, కార్యకర్తలు నాయకుల మధ్య అనుబంధం పెరిగిందన్నారు. గడప గడపకు బిఆర్ఎస్ పార్టీని తీసుకెళ్లాల్సిన బాధ్యతను నాయకులు, కార్యకర్తలమంతా తీసుకొని సైనికుల్లా పని చేద్దామని రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్ధోలు శ్రీరాములు, కౌన్సిలర్‌లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయకుంటే వచ్చే ఎన్నికల్లో గుణపాఠం

కీసర (మేడ్చల్ జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 23, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయకుంటే వచ్చె ఎన్నికల్లో గుణపాఠం తప్పదని, ఐదు వేల కోట్లతో చట్టబద్ధతతో కూడిన రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని రెడ్డి సంఘాల కార్యాచరణ కమిటీ (రెడ్డి ఐకెసి) నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మేడ్చల్ జిల్లా కీసర మండల కేంద్రంలోని కెబిఆర్ కన్వెన్షన్ హాల్‌లో రెడ్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దీనికి రెడ్డి సంఘాల కార్యాచరణ కమిటీ (రెడ్డి ఐకెసి) సమన్వయ కర్త పైళ్ల హరినాథ్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి రెడ్డి సంఘం సభ్యులు అధిక సంఖ్యలో విచ్చేశారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘాల కార్యాచరణ కమిటీ కలిసి వస్తే ప్రభుత్వంతో మాట్లాడి కార్పోరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు తనవంతు కృషి చేస్తానని రెడ్డి సంఘాల కార్యాచరణ కమిటీకి హామీ ఇచ్చారు. ఆ తరువాత రెడ్డి ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో రెడ్లకు, వైశ్యులకు కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించి, నాలుగేళ్ల గడుస్తున్నా ఇప్పటి వరకు చట్టబద్ధతతో కూడిన రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయకుండ కాలయాపన చేస్తున్నట్లు వారు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ విషయంలో మంత్రులను, అధికారులను కలిసి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న దాఖలాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ విద్యా విదానాన్ని పేద రెడ్లకు వర్తింపజేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్‌లో ఐదు ఎకరాల స్థలం, రూ.10కోట్లతో రెడ్డి సంక్షేమ భవనం నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటుకు, బడ్జెట్ సాధనకు రెడ్లంతా పార్టీలకు అతీతంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కార్పోరేషన్ సాధించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగ వెనకబడిన వారికి ఈడబ్ల్యుసిని తీసుకవచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ దానికి సంబంధించి న మండల కార్యాలయాల్లో సర్టిఫికెట్ జారీకి పేద రెడ్లను ఇబ్బందులు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో కొనసాగుతున్న రెడ్ల సామాజిక వర్గం మంత్రులు తమ వర్గాల్లో ఉన్న పేదల కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ఆలోచించాలని వారు కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెడ్డి ఐకెసి నాయకులు సంతోష్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వసంతరెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి,రాఘవరెడ్డి, రామచంద్రారెడ్డి, రాజిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ధర్మారెడ్డి, మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, హరివర్ధన్‌రెడ్డి, డాక్టర్ మల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, సత్తిరెడ్డి, బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

షాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త : చత్రపతి శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి, వీహెచ్‌పీ నాయకుడు బండారి రమేష్ తెలిపరాఉ. ఆదివారం మండల పరిధిలోని సర్దార్‌నగర్‌లో చత్రపతి శివాజీ విగ్రహాన్ని శంకర్‌రావుగారి ఆధ్వర్యంలో అవిష్కరించి పూలమాలలు వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... 17ఏళ్ల వయస్సులో శివాజీ మొట్టమొదటి సారిగా యుద్ధం చేసి బీజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నా కోటను సొంతం చేసుకున్నాడు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడం, తాను చేస్తున్న పని పట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం కలవాడన్నారు. ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచారన్నారు.

## స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం పెంపొందించాలి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 23, ప్రభాత వార్త: ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 106వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్య క్రమానికి ఘట్‌కేసర్ మున్సిపల్ పడమటి సాయిగూడ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు ఎం.భాస్కర్, ఉపాధ్యక్షులు ఎం.శివ కుమార్, ప్రధానకార్యదర్శి వి.శ్రీకాంత్, కార్యదర్శి ఎం.ఉపేందర్‌లు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. సబండ వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం పెంపొందించడానికి పాటుపడ్డారని వారు కొనియాడారు. ఈసందర్భంగా మహాత్మా బసవేశ్వరుని 890వ జయంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. బసవేశ్వరుడు యజ్ఞ యాగాలు, పూజలు చేయడం మూడనమ్మకాలు, స్వర్గ నరకాలు అబద్ధం అని ప్రజలకు తెలియజేశారని తెలిపారు. బసవన్న కార్ల్‌మార్క్స్ కన్నా ముందే సమానత్వం, సోషలిజం కోసం పోరాటం చేశారని రాజ్యాంగం రాసే సమయంలో అప్పటి కర్ణాటక ముఖ్యమంత్రి నిజలింగప్ప బసవన్న గురించి అంబేద్కర్‌కు తెలియజేశారని పేర్కొన్నారు. సామాజిక స్వేచ్ఛను సాధించనంత కాలం చట్టం ద్వారా ఏస్వేచ్ఛను అందించినా ప్రయోజనం ఉండదని అని అంబేద్కర్ మాటలను సచిన్ సూక్తిగా చెప్పారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, నర్సింగ్‌రావు, నారాయణ, గణేశ్‌గౌడ్, బాలయ్య, మహే ్ష్, ఆనంద్, నవీన్, సాయికిరణ్, పవన్, అఖిల్, శ్రీకాంత్, నిఖిల్, భరత్‌కుమార్, ప్రశాంత్, లింగం, శివ, ఉపేందర్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సాధికారత సాధించినప్పుడే దేశం అభివృద్ధి


మహిళలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: మహిళలు సాధికారత సాదించినప్పుడే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఇందుకోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అన్ని రంగాలలో మహిళలు పురుషులతోపాటు సమానంగా రాణిస్తున్నారని, అయితే ఇంకా సాధికారత సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం కార్పోరేటర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన మహిళల గ్రూపు సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మహిళల సాధికారత కోసం ఆనేక సంక్షేమ పథకాలను చేపట్టారని, ఆ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. సంక్షేమ పథకాల గురించి ఆమె మహిళలకు వివరించారు. అలాగే డివిజన్‌లో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సమస్యలను పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా మోర్చా నాయకురాళ్ళు బిందియా, సుజాత, శారద, పద్మజ, పూజ, దేవి, అంబిక, మధు, స్వప్న పాల్గొన్నారు.

## చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం


సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

చార్మినార్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 25వ తేదీన ఆజంపురలోని ఆజం ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ తెలిపారు. పురానీహవేలీలో ఆదివారం జరిగిన మావేశంలో ఆయన మాట్లాడుతూ డివిజన్లలో జెండా పండుగలు నిర్వహించి అనంతరం నాయకులు ఆజంపురలో జరుగుతున్న బిఆర్ఎస్ నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశంలో డివిజన్ల అధ్యక్షులు పి.రాధాక్రిష్ణ, టి.రవీశ్వర్‌రావు, మహ్మద్ హామేర్, మహ్మద్ అహ్మద్, పురానాపూల్ డివిజన్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ రమేష్‌లు సమావేశంలో పాల్గొన్నారు.

## జెండా పండుగను విజయవంతం చేయాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి


కంటోన్మెంట్ బిఆర్ఎస్ ముఖ్య నేతలతో సమావేశమైన మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్,ఏప్రిల్ 23 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు ఈ నెల 25వ తేదీన కంటోన్మెంట్ నియోజకవర్గంలో చేపట్టనున్న బిఆర్ఎస్ జెండా పండుగను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బోయిన్‌పల్లి సౌజన్య కాలనీలోని బిఆర్ఎస్ ముఖ్య నేతలతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతుర్లు లాస్య నందిత, నివేదిత, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్లు మన్నె క్రిషాంక్, డాక్టర్ ఎర్రోళ్ల నశ్రీనివాస్, గజ్జెల నాగేశ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, లోకనాథం, ప్రభాకర్, బిఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్, తేజ్‌పాల్, సదానంద్ గౌడ్, నాగేనేని సరిత పాల్గొన్నారు.

## బసవేశ్వరుని జయంతి అధికారికంగా నిర్వహించటం అభినందనీయం

**తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**


బసవేశ్వరునికి నివాళులర్పిస్తున్న పులిగారి గోవర్ధన్‌రెడ్డి తదితరులు

ధర్నాచౌక్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త: బసవేశ్వరుని వంటి మహనీయుల జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించటం అభినందనీయమని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. ఆదివారం బసవేశ్వరుని జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై నున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బసవేశ్వరుడు గొప్ప కవి, సంఘసంస్కర్త అని, తన కాలంలో లక్షలాది మందిని ప్రభావితం చేసిన పరిపాలనాదక్షుడు ప్రజా నాయకుడు బసవేశ్వరుడని గుర్తు చేశారు. వీరశైవసంఘ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మైనంపల్లిని పరామర్శించిన జంపనప్రతాప్

కంటోన్మెంట్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావ్‌ను ఆదివారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పరామర్శించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే మైనంపల్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

## పద్యనాటకం తెలుగుజాతి సంపద: దక్షిణమధ్యరైల్వే పూర్వ జిఎం సి.రామకృష్ణ


పద్యనాటక కళాకారులను సన్మానిస్తున్న సి.రామకృష్ణ

నాంపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : పద్యం, పద్యనాటకం తెలుగుజాతి స్వంతం, సంపదని, నానాటికి అంతరించిపోతున్న ఈ కళ కాపాడుకొంటూ పోషిస్తూ ప్రోత్సహించాల్సిన బాధ్యత తెలుగువారందరిపైనా ఉందన్న దక్షిణ మధ్య రైల్వే పూర్వ జనరల్ మేనేజర్ సి.రామకృష్ణ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కళాప్రియుడు కావడం మన అదృష్టమని, రాష్ట్రంలో కళాకారులను ఇతోధికంగా ప్రోత్సహిస్తూ ఆదరిస్తున్నారని, ప్రభుత్వంతోపాటు ప్రైవేటు సాంస్కృతిక సంస్థలు కూడా తమవంతు బాధ్యతగా కళలను, కళాకారులను అన్నివిధాలా ఆదుకోవాలని హితవుపలికారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, శ్రీశృంగేరి శంకరమఠం-శ్రీశారదా పీఠం సౌజన్యంతో శ్రీ చోడేశ్వర నాట్యకళామండలి సమర్పణలో కందుర్తి వెంకటకృష్ణ నిర్వహణలో అద్భుతంగా ప్రదర్శింపబడిన గయోపాఖ్యానము పౌరాణిక పద్యనాటకము కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సి.రామకృష్ణ విశిష్ట అతిథులు పి.సుబ్బారావు, డా.శ్రీరంగాచార్యులు, ఎం.ఎస్.కె.ప్రభు, పి.నాగేశ్వరరావు, కె.వి.శ్రీనివాస్‌లతో కలిసి గయోపాఖ్యానంలోని అర్ఘ్య ప్రదానము, యుద్ధ సన్నివేశ ఘట్టాలను కె.వెంకటకృష్ణ, బాలనాగేశ్వరరావు, మల్లాది వెంకటరమణ, బి.నారాయణ, ఎం.రామ్మోహన్‌రావు, భానుమూర్తి ఆయా ప్రధానపాత్రలను అద్భుతంగా నటించిన కళాకారులను ఎంతగానో అభినందించి ఘనంగా సత్కరించారు. గయోపాఖ్యానము పౌరాణిక పద్యనాటకం ఆహుతులైన అశేష ప్రజానీకాన్ని రంజింపజేసి మంత్రముగ్ధులను గావించగా, ప్రేక్షకుల హర్షధ్వానాలు శుభాభినందనలతో పద్యనాటక ప్రదర్శన విజయవంతంగా ముగిసింది.

## ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలి రావాలి : ఎమ్మెల్యే ముఠా గోపాల్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త: ఈనెల 25న ముషీరాబాద్ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి రావాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంగళవారం ఉదయం పదిగంటలకు ఆర్‌టీసీ కళాభవన్‌లో నిర్వహించబోయే ఆత్మీయసమ్మేళనంకు మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. గతంలో ముషీరాబాద్‌లో జరిగిన చేపట్టిన కార్యక్రమాలన్నింటినీ కార్యకర్తలు విజయవంతం చేశారని, బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేస్తున్నారని అభినందించారు. కార్యకర్తలు మరింతగా పనిచేసి బీఆర్ఎస్ చేపడుతున్న అభివృద్ధిని ప్రజలలోకి తీసుకువెళ్లాలని సూచించారు. ముడి చమురు ధరలు పెరగకపోయినా కేంద్రం పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచుతూ పేదలను మరింత ఇబ్బందులకు గురిచేస్తోందని, తెలంగాణ రాష్ట్రంలో వడ్లను కేంద్రం కొనటానికి నిరాకరించినప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం కొని రైతులను ఆదుకుందని గుర్తు చేశారు. బీజేపీ తెలంగాణకు చేస్తున్న ద్రోహాన్ని, బీఆర్ఎస్ చేపడుతున్న అభివృద్ధిని ప్రజలకు తెలియచేయాలని అన్నారు. 25 న జరిగే ఆత్మీయ సమ్మేళనంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టటం జరుగుతుందని, ప్రతి డివిజన్ నుండి 600 మంది ఈ సమ్మేళనంకు హాజరుఅయ్యేలా చూడాలని, నియోజకవర్గంలో ఎక్కడ చూసినా బీఆర్ఎస్ జెండా కనిపించాలని, ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో ఉండి, సమ్మేళనం విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ యువనాయకులు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, రాకేష్ కుమార్, ఆర్.మోజెస్, నర్సింగ్ ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీ గణపతి దేవాలయ ఛైర్మన్ ముచ్చుకుర్తి ప్రభాకర్, పోతుల శ్రీకాంత్, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## ఒయు అధికారులు స్థలం ఇచ్చేందుకు అంగీకరిస్తే మాణికేశ్వరీనగర్ బస్తీలో ఎయిమ్స్ ఎక్సటర్నల్ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



తార్నాక, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం, ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు స్థలం ఇచ్చేందుకు అంగీకరిస్తే మాణికేశ్వరీనగర్ బస్తీలో ఎయిమ్స్ ఎక్స్‌టర్నల్ ఆసుపత్రి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మాణికేశ్వరీనగర్ బస్తీ కభీల పక్షం ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ఓ.యూ స్థలంలో ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అందులోభాగంగా వీరికి మద్దతుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలకంగా పనిచేసిన బస్తీవాసుల కోసం ఓ.యూ అధికారులు స్థలం ఇస్తే ఏమవుతుందని ప్రశ్నించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటే తాము ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రజల డిమాండ్‌లను ప్రభుత్వం, ఓ.యూ అధికారులు లెక్కచేయకుండా ప్రవర్తిస్తే ప్రజల తరుపున పోరాటానికి సిద్ధం అన్నారు. ఇప్పటికే ఓ.యూ స్థలాల్లో మసీదులు, హోటళ్లు, పెట్రోల్ బంక్‌లు వెలిశాయని సామాన్య ప్రజలు కోరుకుంటున్న ఆసుపత్రి నిర్మాణానికి సహకరిస్తే ఏమవుతుందన్నారు. ఈ సమస్యపై వైస్ చాన్స్‌లర్, సీఎస్‌తో మాట్లాడుతానని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రేటర్ అధ్యక్షులు ఆలకుంట హరి, మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్, మేకల సారంగపాణి, మాజీ కార్పోరేటర్ ఆదం విజయ్‌కుమార్, బండ పల్లి సతీష్ గౌడ్, అనిత, వీరన్న, గండికోట నర్సింహ్మా, దేవుడు కుమార్, రాముపర్మ, సుక్క గణేష్ ముదిరాజ్, ఉపేందర్ యాదవ్, జిల్లా బిజేవైఎం నాయకులు గడ్డం మని స్వామి గౌడ్, అజయ్ ముదిరాజ్, వేణు, కెవై. యాదయ్య, ఎల్లయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా బసవ జయంతి వేడుకలు

కొడంగల్, ఏప్రిల్ 23ప్రభాతవార్త : బసవ జయంతి వేడుకలను కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని రావులపల్లి, ఇందనూర్ తదితర గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. బసవ జయంతిని పురస్కరించుకొని ఆదివారం పలు గ్రామాల్లో బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయాలతో పాటు పలు ప్రదేశాల్లో బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. అలాగే పట్టణంలోని శ్రీమహదేవుని ఆలయంలో బసవేశ్వరుడి చిత్రపటానికి మున్సిపల్ చెర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అర్చకులు గడ్డం చంద్రశేఖర్ అద్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి ఊరేగింపుగా వచ్చిన ఎద్దుల(బసవణ్ణలు)జతలకు శనిగెలతో కూడిన ప్రసాదం అందించారు. అనంతరం అధ్యాత్మిక భజన మండలి సభ్యులు ఆలయంలో భజన కార్యక్రమాలు చేపట్టారు. అలాగే మండల పరిధిలోని రావులపల్లిలో బసవేశ్వరుడి చిత్రపటానికి గ్రామ సర్పంచ్ రమేష్‌రెడ్డి తదితరులు పూలమాలలు వేసి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చెర్మెన్ ఉషారాజేందర్, వీరశైవలింగాయత్ సభ్యులు మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు ఆర్.బస్వరాజ్, బుక్క విజయ్‌కుమార్, ఆలయ ఈఓ బాల్‌రాజ్, గంతల సంగప్ప, జగదీశ్, బుక్క బాల్‌ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### కుల, వర్ణ భేదాలను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడు

పెద్దేముల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త: సమాజంలో కుల, వర్ణ భేదాలను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. ఆదివారం బసవేశ్వరుడి జయంతిని పురస్కరించుకొని పెద్దేముల్ మండలంలోని కందనెల్లిలో బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విశ్వ మానవ శ్రేయస్సు కోసం తపించిన జగద్గురువు మహాత్మ బసవేశ్వరుడని కొనియాడారు.

### లింగ వివక్షత నిర్మూలనకు కృషి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త: మహాత్మా బసవేశ్వరుడు కులవ్యవస్థ, వర్ణ విభేదాలను లింగవివక్షతల నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడని ఘట్‌కేసర్ రైతుసేవాసహాకార సంఘం మాజీ డైరెక్టర్ కంట్లం చెన్నప్ప ఆదివారం అన్నారు.

### ఉచిత వైద్య సేవలు అభినందనీయం

అడ్డగుట్ట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు నిర్వహించేందుకు డాక్టర్లు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. షెనాయ్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ దీన్‌దయాల్ ఆధ్వర్యంలో ఆదివారం ఈస్ట్ మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ శిబిరంలో ఆర్థో, ఈఎన్‌టీ, గైనకాలజీ, చిన్నపిల్లలు, జనరల్ వంటి వైద్య నిపుణులు పాల్గొని రోగులకు ఉచిత వైద్య సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినేయ్, నరేశ్, లల్లూ, హరి, గిరి తదితరులు పాల్గొన్నారు.

**రిపోర్టర్లు కావలెను**

'వార్త' తెలుగు జాతీయ దినపత్రికలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషపై మంచి పట్టు ఉండి, స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన వారు అర్హులు. ఈ ప్రకటన వెలువడిన వారం రోజుల్లోగా దరఖాస్తు చేయాలి.

| | | |
|---|---|---|
| 1. పంజాగుట్ట | 2. బంజారాహిల్స్ | 3. జూబ్లీహిల్స్ |
| 4. మాదాపూర్ | 5. రాజేంద్రనగర్ | 6. సుల్తాన్‌బజార్ |
| 7. ముషీరాబాద్ | 8. నారాయణగూడ | 9. కార్వాన్ |
| 10. అంబర్‌పేట | 11. మౌలాలి | 12. నల్లకుంట |
| 13. నాచారం | 14. బోయిన్‌పల్లి | 15. చర్లపల్లి |
| 16. పీర్జాదిగూడ | 17. గోల్కొండ | |

దరఖాస్తులు పంపవలసిన చిరునామా
హెచ్ఆర్ మేనేజర్
'వార్త' జాతీయ తెలుగు దినపత్రిక
# 396, లోయర్ టాంక్ బండ్, హైదరాబాద్.

**BEFORE THE DEBT RECOVERY TRIBUNAL-II::TELANGANA AT HYDERABAD**
**S.A.NO. 267 OF 2022**

Between:
Shri Kurapati Rajeev
..Applicant
AND
- Authorized Officer, ICICI Home Finance Company Limited
- Sri Padarthi Sudhakara Rao,
- Sri K.V. Seshagiri Rao
..Respondents

To
Sri K.V. Seshagiri Rao, Late K. Bhyrava Murthy, Age: 68 years, Occ: Business, R/o H. No. 1 – 8 – 566 to 575, Flat No. EGK Enclave, RTC X Roads,Hyderabad.

Take Notice that I have filed S.A. 267 of 2022 in the Hon'ble Debts Recovery Tribunal – II at Hyderabad on behalf of the Applicant under Section 17 of the Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002, and arrayed you as Respondent No. 3. I.A. No. 1228 of 2022 has been filed in the above S.A. seeking stay against the 1st Respondent from recovering possession of the Applicant's property situated at Plot No. 6, S.R.R. Heights, Bowrampet Village and Gram Panchayath, Quthbullapur Mandal, Ranga Reddy District, and the same has been ordered on 31-10-2022.You are hereby directed to appear in the Debts Recovery Tribunal – II at Hyderabad on 11-05-2023 at 10-30 AM in person or through an advocate failing which the above S.A. along with the said I.A. will be determined in your absence.

(By Order of the Hon'ble Debts Recovery Tribunal – II at Hyderabad)
**P. VENKATESH** (Advocate)
Counsel for the Applicant
Place: Hyderabad
Date: 25-04-2023

**PUBLIC NOTICE**

The General Public are hereby informed and cautioned that my client Canara Bank, MCB Hyderguda Branch, Hyderabad is intending to receive the schedule plot/property as substitute property from its borrower **SRI. CHUNDI VENKATA RAMA SUBBA RAO** S/o Late C. Murali Krishna R/o Saidabad Colony, Saidabad, Hyderabad i.e. Plot No.47, adm. 150 Sq yds, near Gayathri Nagar Colony, Ward No.5, Block No.2, in Sy No. 144/AA, situated at Sahebnagar Kalan Village, under GHMC L.B Nagar Circle Hayathnagar Revenue Mandal, R.R Dist, who acquired the plot under a Regd Sale deed doc No. 8320/2019 dated 25.06.2019 purchased from his vendor Sri.B. Shanker by releasing the existing mortgaged property belonging to the borrower. In turn Sri.B. Shanker purchased the plot from his vendors Sri.G.Madhusudhan Reddy and Sri.G.Srinivas Reddy both are rep. by their Regd AGPA holder Sri.K.Satish Kumar under Regd Sale deed doc No. 1121/2007 dated 19.09.2007 Regd before SRO Vanasthalipuram. The above said purchaser/ Regd AGPA holder Sri.K.Satish Kumar purchased the said plot from his vendors under Regd AGPA doc No. 2521/2007 dated 26.02.2007 from the same vendors Sri.G.Madhusudhan Reddy and Sri.G.Srinivas Reddy respectively. Prior to the above transactions the subject plot is an Agricultural land which belongs to Sri.B.Narashima Reddy and 3 others executed a Regd AGPA doc No. 11134/2003 in favour of M/s.Sri Tirumala Housing Private Limited. In turn an extent of land Ac. 3.18 gts again sold to Sri.G.Madhusudhan Reddy and Sri.G.Srinivas Reddy under a Regd Sale deed doc No. 10822/2004 dated 30.07.2004. It is noticed that the first original sale deed of the subject plot bearing doc No. 2521/2007 dated 26.02.2007 was lost and the borrower lodged a complaint before SHO Saidabad on 22.02.2023 and necessary efforts were made by the P.S regarding tracing of original Sale deed. Since the said efforts were not fruitful, police issued not traceable certificate dated 25.02.2023. In that context my client bank is inviting any claims, rights, possession, charge, mortgage private or public, securities, agreements and any court litigations etc., against the property under lost document and that they may approach the undersigned within 10 days with all their objections basing on the original link documents in their possession against the schedule plot. In case if there are no claims received/noticed from anybody, my client bank will proceed further in receiving the schedule plot as substitute property, with an impression that the missing document in original is genuine and there are no objections / litigations against the schedule plot in any manner. Later claims will not be entertained.

**SCHEDULE OF PROPERTY**

All that the Plot No.47, adm. 150 Sq yds near Gayathri Nagar Colony, Ward No.5, Block No.2, in Sy No. 144/AA, situated at Sahebnagar Kalan Village, under GHMC L.B Nagar Circle Hayathnagar Revenue Mandal, R.R Dist, and bounded by : - North-Plot No.48, South-No.46, East-25 Ft Wide Road, West-Plot No.77.

**G.NARENDRA BABU,** Advocate,
O/o 16-1-30/A/12, Flat No.3,
Pushpa Nilyam, Lokayuktua Colony,
Saidabad Colony, Hyderabad -500059.
**Cell No. 9441002323, 9121067007**

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి : రామ్‌రెడ్డి



జోడో యాత్రలో భాగంగా ప్రజలతో మాట్లాడుతున్న మల్‌రెడ్డి రాంరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. బి.ఎన్. రెడ్డి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మకుటం సదాశివుడు ఆధ్వర్యంలో ఆదివారం సాగర్ కాంప్లెక్స్‌లో హాత్ సే హాత్ జోడోయాత్ర నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికోసం పార్టీ మారానన్న ఎమ్మెల్యే తన సొంత అభివృద్ధి తప్ప నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. బి.యన్.రెడ్డి డివిజన్లో పార్కులు, రోడ్డులు కబ్జా అవుతుంటే ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ చోద్యం చూస్తున్నారన్నారు. సాహెబ్‌నగర్ నుండి ఇంజాపూర్ వెళ్లే ప్రధాన రహదారిని కబ్జా చేసి విల్లాలు కడుతుంటే స్థానిక ఎమ్మెల్యే, డివిజన్ కార్పొరేటర్ అందులో ఒక్కొక్క విల్లా తీసుకున్నారని ఆరోపణలు ఉన్నాయని అందుకే ఆ బిల్డర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అడ్వకేట్లు రోడ్డు కబ్జాపై కలెక్టర్ కూడా ఫిర్యాదు చేశారని అయినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు స్పందించడం లేదని దీనిని బట్టి ఎమ్మెల్యే పాత్ర, కార్పొరేటర్ పాత్ర ఉందోలేదో ప్రజలకి అర్థమవుతుందన్నారు. శాతవాహన కాలనీలో పసిపిల్లలపై కుక్కలదాడితో తీవ్ర గాయాలైన పట్టించుకునే నాథుడు లేదని మండిపడ్డారు. వీధికుక్కలని కూడా నిలువరించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందా అని నిలదీశారు. అభివృద్ధిపై ప్రజలు ప్రశ్నిస్తారన్న భయంతో సూర్యుడు ఉదయించక ముందుకే దొంగలా తన అనుచరులతో కలిసి కాలనీలలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే తానేదో ఘనకార్యం చేసినట్టు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తాను పార్టీ మారినప్పటి నుంచి నేటి వరకు తన నిధుల నుంచి నియోజకవర్గ అభివృద్ధికి ఏ పనులు చేశారో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికలలో ఎల్బీనగర్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే సత్తా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ రెడ్డి, వినయ్ పటేల్, శివ కుమార్, బోడ రాజశేఖర్, రమేష్ నాయక్, శ్రీపాల్ రెడ్డి, శ్రీనివాసరావు, కిషోర్ గౌడ్, సురేందర్ రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి,శ్యామ్ చరణ్, మంజుల రెడ్డి, రత్న కుమారి, భాగ్యలక్ష్మి స్వర్ణ మాధవి, నరసింహ యాదవ్, కవిత, రామకృష్ణ, శరత్, జానీ బాబా, శ్రీకాంత్, కృష్ణారెడ్డి,కిరణ్,నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మైనంపల్లిని పరామర్శించిన డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి



మైనంపల్లిని పరామర్శిస్తున్న నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి

**తార్నాక, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ యశోద హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును ఆదివారం నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మైనంపల్లి ఆరోగ్యం గురించి వైద్య సిబ్బందితో వారు మాట్లాడి ఆయన ఆరోగ్యం త్వరితగతిన కోలుకునేటట్లు చూడాలని సూచించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తుర్కయంజాల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ 22వ వార్డు పరిధిలో ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం 1984–85 పదవతరగతి బ్యాచ్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల హయత్‌నగర్ మండల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. అప్పటి తెలుగు పండితులు కె.జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి, పిటి వెంకటప్పయ్య లను గురువే దైవంగా భావించి వారినీ ఆహ్వానించి శాలువలతో పూలమాలతో ఘనంగా సన్మానం నిర్వహించారు. 90 మంది విద్యార్థులు హాజరై గురువుల ఆశీర్వాదం తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. 38 సంవత్సరాల తర్వాత ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కుంట జగదీశ్వర్‌రెడ్డి, బిక్షపతి, బాలకిషన్, బండారి భాస్కర్, మల్లెల బాలరాజ్, శ్రీశైలంరెడ్డి, భూపతిరెడ్డి, ఎండి సలీం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సంకల్ప యాత్రకు తరలిన నాయకులు



సభకు వెళ్తున్న కార్పొరేటర్ శ్రీవాణిఅంజన్‌కుమార్

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** బిజెపి చేవెళ్ల పార్లమెంట్ ప్రవాస్ యోజన విజయ్ సంకల్పసభకు సరూర్‌నగర్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్‌కుమార్ ఆధ్వర్యంలో సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాకతో బిఆర్ఎస్ నాయకుల గుండెల్లో భయం మొదలైంది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల అంజన్, బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి హమాలీలను ఇబ్బందులకు గురి చేస్తున్న కార్గో ఏజెంట్ : మారుతి

**మలక్‌పేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** టిఎస్ ఆర్టీసి కార్గో ఏజెంట్ ఆర్టీసి హమాలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని యూనియన్ అధ్యక్షుడు కారింగుల మారుతి ఆరోపించారు. దిల్‌సుక్‌నగర్ ఆర్టీసి డిపోవద్ద హమాలీలతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్‌ఆర్టీసి ఏజెంట్ హమాలీ కూలీల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గత మూడు సంవత్సరాలనుండి ఆర్టీసి కార్గో పార్సిల్‌ను నిర్వహిస్తున్న విషయం అందరికి తెలిసిందేనని, కార్గో పార్సిల్ లోడింగ్, అన్‌లోడింగ్‌లను ఆర్టీసి హమాలీ కూలీలు చేస్తున్నారని వివరించారు. దిల్‌సుక్‌నగర్‌లో ఏజెంట్ మారడంతో నూతనంగా వచ్చిన ఏజెంట్ దౌర్జన్యంగా ఆర్టీసి కూలీలు చేయాల్సిన పనిని తానే తీసుకుంటానని దౌర్జన్యంగా కూలీలను రావద్దని వేధిస్తున్నాడని ఆరోపించారు. బస్సులు మొదలైనప్పటినుండి ఆర్టీసి కూలీలు అదే పనిని నమ్ముకుని తమ జీవితాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళితే పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దశరత్, దాస్, శ్రీను, పలువురు కార్మికులు, కూలీలు పాల్గొన్నారు.

# మురుగు నీరు, డంపింగ్ యార్డు సమస్య పరిష్కారంకోసం కలసికట్టుగా పోరాడదాం

**హయత్‌నగర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** రాజకీయాలకు అతీతంగా కలసికట్టుగా ఉద్యమించి గ్రామంలోని మురుగునీరు,డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించుకోవాలని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ అఖిలపక్ష నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు అన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పసుమాముల గ్రామంలోని చెరువుల్లోకి వచ్చి చేరుతున్న మురుగునీటితో పాటు డంపింగ్ యార్డు సమస్యపై ఆదివారం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు శంకరయ్యగౌడ్ మాట్లాడుతూ... అధికారుల అనాలోచిత నిర్ణయాల కారణంగా పదేళ్లుగా గ్రామస్తులు మురుగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సాక్షాత్తు రెండు నెలల క్రితం ఎమ్మెల్యే గ్రామానికి వచ్చి సమస్యను పరిశీలించినా పరిష్కారానికి అడుగు ముందుకు పడలేదని తెలిపారు. సాయంత్రం అయ్యిందంటే మురుగు, దోమలతో సతమతం అవుతున్నామని, ఎమ్మెల్యే, అధికారులతో గ్రామానికి వచ్చి సాయంత్రం 6 నుంచి రాత్రి 8గంటలవరకు ఉంటే పరిస్థితి అర్థం అవుతుందన్నారు. ఓవైపు మురుగునీటి సమస్య ఇలాఉంటే... ఇప్పుడు డంపింగ్ యార్డు ఏర్పాటుతో గ్రామస్థులకు మరిన్ని ఇబ్బందులు సృష్టించేందుకు చూస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఔటర్ రింగురోడ్డుకు వెలుపల 137 సర్వేనెంబరులో డంపింగ్ యార్డుకు స్థలాన్ని కేటాయించి దాదాపు 70–80 లక్షల రూపాయలు ఖర్చు చేసి తిరిగి డంపింగ్ యార్డును ఔటర్ లోపలివైపు శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం పక్కన ఏర్పాటుకు నిర్ణయించడం సరికాదన్నారు.

**మా దృష్టికి రాలేదు: ఛైర్‌పర్సన్ చెవుల స్వప్న**

టీఆర్ఎస్ నాయకులు గోని భాస్కర్‌గౌడ్, గోవర్ధన ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పాలకవర్గం తీర్మాణం చేయకుండా డంపింగ్ యార్డును ఎలా తరలిస్తున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సహకారంతో దశలవారిగా పనులు పూర్తిచేస్తున్నామన్నారు. డంపింగ్ యార్డు తరలింపును అడ్డుకోవడంలో ప్రజా ప్రతినిధులు విఫలం అయ్యారని ప్రజలే నేరుగా రంగంలోకి దిగాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. అనంతరం ఛైర్‌పర్సన్ చెవుల స్వప్న మాట్లాడుతూ... మురుగునీటి సమస్య విషయమై ఎమ్మెల్యేకు పలుమార్లు విన్నవించినా ఆయన స్పందించలేదని తెలిపారు. డంపింగ్ యార్డు తరలింపు విషయం ఇప్పటి వరకు తన దృష్టికి రాలేదన్నారు. ఈనెల 27న జరుగనున్న కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో డంపింగ్ యార్డు తరలింపుపై చర్చిస్తామని, గ్రామస్థులు కూడా సమావేశానికి రావాలని ఆమె సూచించారు. ఈ క్రమంలో ఛైర్‌పర్సన్, టీఆర్ఎస్ నాయకులకు మధ్య కొంతవాగ్వాదం జరిగింది. మురుగునీటి సమస్య పరిష్కారంతో పాటు డంపింగ్ యార్డు తరలింపుపై ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించి పరిష్కార మార్గాన్ని సాధించాలని గ్రామ యువజన సంఘాల ప్రతినిధులు అఖిలపక్ష నాయకులను కోరారు. యుజవన సంఘాల ప్రతినిధి కేశి శివలింగంగౌడ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.

## బండారి లక్ష్మారెడ్డి సేవలు అనిర్వచనీయం



బండారి లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న గోలి లక్ష్మణ్ బృందం

**కుషాయిగూడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** వైద్యం విద్య కోసం బిఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక ఛైర్మన్ బండారి లక్ష్మారెడ్డి చేస్తున్న సేవలు అనిర్వచనీయం అని సంఘ సేవకులు గోలి లక్ష్మణ్ పటేల్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని జై జవాన్‌కాలనీ కమలానగర్ ఏఎస్ రావు నగర్ కాప్రా ప్రాంతాలలో నివసిస్తున్న ఆర్థిక స్తోమత లేని విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్య కోసం పొందిన అడ్మిషన్లకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం ఆయనను సంప్రదించగా ప్రభుత్వంద్వారా 20 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేసిన సందర్భంగా గోలి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జై జవాన్ కాలనీ లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా గోలి లక్ష్మణ్ మాట్లాడుతూ నిరుపేదల పాలిటి పెన్నిధిగా బండారు లక్ష్మారెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులకు బండారి లక్ష్మారెడ్డి అండగా ఉంటాడని ఈ సందర్భంగా తెలిపారు. ఎటువంటి ఆపద ఉన్న తన వద్దకు రావాలని డాక్టర్ సీటు లభించిన ఆర్థిక స్తోమత లేని విద్యార్థులకు పూర్తి ఫీజు బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారానే చెల్లిస్తానని ఈ సందర్భంగా బండారు లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మైపాల్ రెడ్డి , రాజన్న,గోలి శ్రీనివాస్ , ప్రకాష్, ఎల్‌బిసి శ్రీనివాస్, భరత్ నగర్ కాలనీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జై జవాన్ కాలనీ అధ్యక్షులు తిరుమలయ్య యాదవ్, అల్లూరయ్య, రహీం, శ్రీనివాస్, మహేష్ గౌడ్, జంపాల్ రెడ్డి, పూసల రమేష్, మాధవరెడ్డి, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో లార్డ్స్ ప్రతిభ



విజేతలుగా నిలిచిన లార్డ్స్ విద్యార్థులు

**సరూర్‌నగర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నంలోని నేచర్ వల్లీ రిసార్ట్స్‌లో ఇంటర్నేషనల్ కరాటే సిల్వర్ జూబ్లీ సెమినార్ సందర్భంగా నిర్వహించిన కరాటే పోటీల్లో జిల్లెలగూడ లార్డ్స్ హై స్కూల్‌కు చెందిన కరాటే విద్యార్థులు ప్రతిభ కనబరిచి బెల్టులు, సర్టిఫికెటుల్లు సాధించారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ సెమినార్‌కు హాజరైన జపాన్‌కు చెందిన అంతర్జాతీయ కరాటే గ్రాండ్ మాస్టర్ సంకుకై చేతుల మీదుగా లార్డ్స్ విద్యార్థులు కరాటే గ్రేడ్‌ల బెల్టులు, సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ సందర్భంగా లార్డ్స్ విద్యా సంస్థల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డిలు విజేతలపై లార్డ్స్ విద్యార్థులను అభినందించారు.

## విజయ సంకల్ప సభకు తరలిన బిజెపి నేతలు

**సరూర్‌నగర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ళలో బిజెపి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన విజయ సంకల్ప సభకు మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ నుండి రామిడి శేఖర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, శంకరప్ప, ఎం.ప్రభాకర్‌రెడ్డి,లింగారెడ్డి, లక్ష్మారెడ్డిలతో పాటు పలువురు తరలివెళ్ళారు. అదే విధంగా నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి కార్పొరేటర్లు, నాయకులు, అనుబంధ సంస్థల శ్రేణులు అమిత్ షా సభకు తరలివెళ్ళారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్ 26వ డివిజన్ నుండి బిజెపి ఇంఛార్జి జక్కిడి మంజుల జంగారెడ్డి ఆధ్వర్యంలో శివరాంరెడ్డి, జంగాచారి, రాంబాబుగౌడ్, వనం శ్రీనివాసులు తదితరులు చేవెళ్ళకు తరలివెళ్ళారు.

## ముగిసిన ఎన్‌పిఎల్ క్రికెట్ పోటీలు




విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న పన్నాల కృష్ణారెడ్డి

**సరూర్‌నగర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** నాదర్‌గుల్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎన్‌పిఎల్ (నాదర్‌గుల్ ప్రీమియం లీగ్ సీజన్–5) క్రికెట్ పోటీలు ఆదివారం ముగిసాయి. హోరాహోరీగా జరిగిన ఫైనల్ పోటీలో నాదర్‌గుల్ కింగ్స్ ఎలెవన్ జట్టు (వల్లపు సుభాన్ యాదవ్ టీం) నాదర్‌గుల్ సూపర్ కింగ్స్ (యెల్చల పురుషోత్తంరెడ్డి టీం)జట్టుపై విజయం సాధించింది. పోటీల అనంతరం విజేత జట్టుకు పన్నాల కృష్ణారెడ్డి రూ.55,555 నగదు బహుమతిని, ట్రోఫీని, రన్నరప్ జట్టుకు యెల్చల పురుషోత్తంరెడ్డి రూ.33,333ల నగదు బహుమతిని, ట్రోఫీని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, గ్రామ పెద్దలు, టీంల ఫ్రాంచైజర్సలతో పాటు ముద్దం వెంకట్‌రెడ్డి, తిరుపల్లి సుధాకర్ యాదవ్, యాలాల జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యాటౌన్ షిప్‌లో సిసి కెమెరాలు ప్రారంభం : మేయర్ పారిజాత



మేయర్ పారిజాత నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న కాలనీ ప్రజలు

**సరూర్‌నగర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 31వ డివిజన్ శ్రీ విద్యాటౌన్ షిప్ కాలనీలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. మాజీ వైస్‌ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, నేనావత్ బాలు నాయక్, నాయకులు ఎర్ర జైహింద్ తదితరులతో కలిసి ఆమె సిసి కెమెరాలను ప్రారంభించారు. అనంతరం గ్రీన్ రిచ్ కాలనీలో పర్యటించి కాలనీవాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో శ్యామ్ సుందర్‌రెడ్డి, నారాయణగౌడ్, రవీందర్‌రెడ్డి, మనోహర్, శ్రీనివాస్, రాముగౌడ్, యాదయ్యగౌడ్, ఇక్కె శ్రీనివాస్, పన్నాల రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీవనది ఫౌండేషన్ అధ్యక్షురాలుగా మంజులారెడ్డి

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జీవనది ఫౌండేషన్ అంతర్జాతీయ మహిళాధ్యక్షురాలిగా టేకుల మంజులారెడ్డి నియామకం అయ్యారు. జీవనది ఫౌండేషన్ అంతర్జాతీయ మహిళాధ్యక్షురాలిగా టేకుల మంజులారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వుల పత్రాన్ని వ్యవస్థాపక అధ్యక్షురాలు ఇంటి లక్ష్మీదుర్గ, అంతర్జాతీయ గౌరవఅధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, దిలీప్‌రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా మంజులారెడ్డి మాట్లాడుతూ నీటికాలుష్యం పెరుగుతుందని, ప్లాస్టిక్ వాడడం ఎక్కువైందని, దీనివల్ల జీవికి మనుగడ కష్టమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పర్యావరణాన్ని పరిరక్షించడంలో కృషి చేస్తామన్నారు. జీవనది ఫౌండేషన్ ప్రధానఉద్దేశం నదీజలాలను శుద్ధి చేయడం, మొక్కలను నాటడం, పురాతన దేవాలయాలను శుభ్రం చేయడం, జూట్‌బ్యాగ్స్ పంపిణీ చేయడం ఇలాంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. అనాథ వృద్ధుల కోసం సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.

## ఘనంగా మహాత్మ బసవేశ్వర జయంతోత్సవాలు

**వనస్థలిపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మహాత్మ బసవేశ్వర 890వ జయంతి ఉత్సవాలను ఎల్బీనగర్ నియోజకవర్గ వీరసేవ లింగాయత్ సమాజం అధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు ముఖ్యఅతిధిగా బిఎన్‌రెడ్డి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మిప్రసన్న రామ్మోహన్ గౌడ్ హాజరై వనస్థలిపురం రైతుబజారు వద్ద గల బసవేశ్వర విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, శ్రవణ్‌కుమార్, విజయ్‌కుమార్, కుషాల్‌కుమార్, సంతోష్, వాలి బస్వారాజ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కృషి : అస్మా ఖాటూన్



నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్న అస్మా ఖాటూన్, అఫానుల్లాఖాన్

**మలక్‌పేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** పేదల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామనని ఎంబిటి సీనియర్ నాయకురాలు అస్మాఖాటూన్, అఫానుల్లాఖాన్‌లు పేర్కొన్నారు. చంచల్‌గూడలోని ఎంబిటి కార్యాలయంవద్ద ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా పేద ప్రజలకు వారు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి తమ వంతు సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంకోసం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మలక్‌పేట పరిసర ప్రాంత ప్రజలతో పాటు నగరంలోని వివిధ ప్రాంత ప్రజలు, ఇతర జిల్లాలనుండి ప్రజలు ప్రజా దర్బార్ కార్యక్రమానికి విచ్చేసి తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి తమ దృష్టికి తీసుకువస్తున్నారని, ప్రజలు పేర్కొన్న సమస్యలకు వెంటనే తాము స్పందించి తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. అదే విధంగా అనారోగ్యానికి గురైన వారికి ఉచితంగా వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే వారి పరిష్కారానికి కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి: నల్ల రఘుమారెడ్డి

**సైదాబాద్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ఈ నెల 25వ తేదీన జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నాయకులు నల్ల రఘుమారెడ్డి కోరారు. సాయిరాంనగర్‌లో సుంకోజు కృష్ణమాచారి, ఒరుగంటి వెంకటేషంతో కలిసి ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కమిటీల ప్రతినిధులు, మాజీ ప్రతినిధులతో పాటు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముదుపు రాజిరెడ్డి, రోజారెడ్డి, గౌని అనసూయ, ఉమా మహేశ్వర్, గోపాల్ ముదిరాజ్, వసంతరెడ్డి, విజయలక్ష్మి, రజని. లక్ష్మి, రమాదేవి, ఉషా, రాధిక, యాదిరెడ్డి, మల్లేష్‌గౌడ్, శివ, జగదీష్, తిరుపతిరెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో శ్రీవరహేష్టి



ఆలయాన్ని సందర్శించిన న్యాయమూర్తులు మాధవిదేవి, నిషితపాత్రుడు

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** గోవింద నామస్మరణతో వాసవికాలనీ మారుమోగుతోంది. ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని శ్రీఅష్టలక్ష్మి దేవాలయంలో 27వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం శ్రీవరహేష్టి కార్యక్రమాన్ని వేద బ్రాహ్మణుల మంత్రాల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదే విధంగా ఉత్సవమూర్తులకు తిరుమంజనం, సూర్యప్రభ సేవ తదితర కార్యక్రమాలను భక్తుల కులాహలం మధ్య వైభవంగా నిర్వహించారు. అష్టలక్ష్మి దేవాలయం మాడవీధులలో కళాకారుల ఆటపాటలమధ్య స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. అష్టలక్ష్మిఆలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి మాధవిదేవి, రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి నిషితపాత్రుడు పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ వారిని శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ ఫౌండర్ ఛైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, ఛైర్మన్ సోమ సురేష్, కార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయిత అంజయ్యగుప్తా, బ్రహ్మోత్సవ కమిటీ కన్వీనర్ గౌరిశెట్టి అరుణ్, ధర్మాధికారి జయశంకర్ బాలగోపాల్, కమిటీ సభ్యులు చిలుకా ఉపేందర్‌రెడ్డి, బొగ్గరపు రవీందర్, తమ్మన శ్రీధర్, గండి శ్రీకాంత్, దాచేపల్లి శ్రీనివాస్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## రూ.650 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గాన్ని మంత్రి సబితారెడ్డి అభివృద్ధి చేశారు

### ఏమి చేయలేదన్న అందెల ఆరోపణలు అర్థరహితం

**సరూర్‌నగర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** గడచిన నాలుగున్నర సంవత్సరాలలో మహేశ్వరం నియోజకవర్గంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి రూ.650 కోట్లతో అభివృద్ధి చేస్తే అవగాహన లేకుండా నియోజకవర్గ బిజెపి నాయకుడు అందెల శ్రీరాములు యాదవ్ అసలు అభివృద్దే చేయలేదని ఆమెపై లేనిపోని విమర్శలు చేయడం అర్థరహితమని బిఆర్ఎస్ నాయకులు ఎద్దేవా చేశారు. జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శులు బేర బాలకిషన్, మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఉపాధ్యక్షులు నిమ్మల నరేందర్‌గౌడ్, గంగాపురం లక్ష్మీ నర్సింహారెడ్డి, మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ల అధ్యక్షులు అర్కల కామేష్‌రెడ్డి, రామిడి రాంరెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురేందర్‌రెడ్డి తదితరులు సబితారెడ్డిపై అందెల శ్రీరాములు చేసిన ఆరోపణలు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భర్త స్వర్గీయ ఇంద్రారెడ్డి వర్ధంతి రోజు శనివారం విచారంలో ఉంటూ స్వగ్రామంలో సబితారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పిస్తున్న వేళ మానవత్వం లేకుండా ఆమెపై శ్రీరాములు ఆరోపణలు, విమర్శలు చేయడం శోచనీయమని అన్నారు. రాత్రనక, పగలనక అహర్నిషలు నియోకవర్గంలో ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వం నుండి వందల కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్న ఆమెను విమర్శించడం అందెలకు తగదని వారన్నారు. 2018నుండి 2023వరకు సబితారెడ్డి రూ.40.5 కోట్ల ఎల్ఆర్ఎస్, రూ.184 కోట్ల హెచ్ఎండిఎ, రూ.13 కోట్ల టియుఎఫ్ఐడిసి, రూ.92 కోట్ల ఎస్ఎన్‌డిపి, రూ.27 కోట్ల అర బ్రన్ ఫారెస్ట్, రూ.165 కోట్ల పిఆర్ ఇంజనీరింగ్,రూ.250 కోట్ల ఆర్అండ్‌బి, రూ.15 కోట్ల టిఎస్ఐఐసి, రూ.37 కోట్ల సిడిఎఫ్, డిఎంఎఫ్ఐ, ఎస్‌డిఎఫ్, రూ.10 కోట్ల సిఎంఆర్ఎఫ్, ఎల్ఓసి, రూ.40కోట్ల షాదీముబారక్, కళ్యాణలక్ష్మి, రూ.95 కోట్ల విద్యాశాఖ నిధులు తీసుకొచ్చారని వారు వివరించారు. వీటిపై అవగాహన లేకుండా వాస్తవాలు తెలుసుకోకుండా అందెల అర్థంపర్థం లేకుండా విమర్శలు చేశారని వారన్నారు. నియోజకవర్గ బిజెపి రేసులో వెనకబడ్డ ఆయన ఉనికి చాటుకోవడానికి మంత్రిపై ఆరోపణలు చేస్తున్నారని వారు ఎద్దేవా చేశారు. ఆరోపణలు, విమర్శలు చేసే ముందు బిజెపికి చెందిన సీనియర్లు, అనుభవజ్ఞులైన వారి దగ్గర సమాచారం తీసుకుంటే బావుండేదని వారు సూచించారు. సబితారెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూస్తున్న ప్రజలు అందెల విమర్శలను పట్టించుకోరని వారన్నారు. ఈ సమావేశంలో దీప్‌లాల్ చౌహాన్, అంజయ్య ముదిరాజ్, సిరూర్ బాలరాజ్, పొట్టి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు బాటసారులకు ఎంతో మేలు చేస్తాయి : బండ కార్తికారెడ్డి

**తార్నాక, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ఎండాకాలంలో చలివేంద్రాలు బాటసారులకు ఎంతో ఉపయోగ పడుతాయని నగర మాజీ మేయర్, బిజేపీ నాయకురాలు బండకార్తికచంద్రారెడ్డి పేర్కొన్నారు. బిజేపీ నగర కార్యదర్శి మల్లికంటి వీరన్న ఆధ్వర్యంలో తార్నాక చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బిజేపి అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్, మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నిఏళ్లుగా చౌరస్తాలో ఏర్పాటు చేస్తూ ప్రజల దహార్తిని తీర్చుతున్నామని చెప్పారు. ఇలాంటివి విరివిగా కూడళ్లలో ఏర్పాటు చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్ రెడ్డి, రాముపర్మ, సుక్కగణేష్ ముదిరాజ్, కొన్నె సంపత్,మణి, టెంపుల్ సాయి, ఉపేందర్ యాదవ్, బిక్షపతితో పాటు పలువురు పాల్గొన్నారు.

## క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి : చింతల

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** క్రీడలు శారీరక ఉల్లాసంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని నాగోల్‌డివిజన్‌కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్‌లో జిహెచ్ఎంసి ద్వారా వచ్చిన క్రికెట్ కిట్లను కార్పొరేటర్ నివాసంలో ఆదివారం జైపురికాలనీకి చెందిన పలువురు యువకులకు కార్పొరేటర్ అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ క్రీడలవల్ల మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందన్నారు. ఆటలు ఆడటంవలన ఎముకలు, కండరాల పెరుగుదల, మంచి రక్త ప్రసరణ, వయసుకు తగ్గ బరువు, మెదడు, గుండె కూడా చక్కగా పనిచేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డప్పు రాజు, కాలనీ యువత పాల్గొన్నారు.

## సిబిఐ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు : కృష్ణ




సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణ తదితరులు

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని సిపిఐ జిల్లా నాయకుడు బొడ్డుపల్లి కృష్ణ పేర్కొన్నారు. బిజెపి హటావో దేశ్‌కో బచావో సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు ప్రజాపోరులో భాగంగా నాగోల్, కొత్తపేట డివిజన్లలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమం విజయవంతం చేయాలనీ కృష్ణ పిలుపునిచ్చారు. న్యూ నాగోల్‌లోని సిపిఐ ప్రజాసంఘాల కార్యాలయం ఎస్ఏడాంగే భవనంలో ఉదుతల మల్లేష్ అధ్యక్షతన ఆదివారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధిక ధరలు, రేషనకార్డులు, డబుల్ బెడ్‌రూమ్, యువతకు ఉద్యోగాలు, ఇంటి స్థలం వున్నవారికి రూ.5లక్షల ఋణం, పేదలకు విద్యా, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.లలిత, మల్లేష్, సంజన, రవి పాల్గొన్నారు.